



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 150 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 9 ఫిబ్రవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## బైడెన్ పై ప్రతీకారం.. ట్రంప్ సంచలన నిర్ణయం!



**వాషింగ్టన్ :** అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. అధికార పగ్గాలు చేపట్టి.. కేవలం 20 రోజులు కూడా కాకముందే.. తనదైన శైలిలో దూసుకుపోతూ.. దూకుడు పెంచారు. ప్రపంచ దేశాలకు చెందిన అక్రమ వలస దారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇజ్రాయెల్ను స్వాధీనం చేసుకుంటామని.. పనామా కాలువను తామే ఉంచుకుంటామని.. ఇలా రోజుకో విన్యాసంతో ఆయన రెచ్చిపోతున్నారు. ప్రపంచ దేశాలపై సుంకాలు వేయడం ద్వారా.. తన పంతం నెగ్గించుకుంటున్నారు. ఈ క్రమంలో

మిగతా 2

## గృహహింస కేసుపై సుప్రీం కీలక వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గృహ హింస ఫిర్యాదులపై గత కొంతకాలంగా తీవ్రమైన చర్చ జరుగుతుందనే కథనాలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో చాలా వరకూ వాస్తవాల ఆధారంగానే ఫిర్యాదులు చేసి, కేసులు పెట్టినా.. మరికొన్నింటి విషయాల్లో తప్పుడు ఆరోపణలు, తప్పుడు కేసులుగా ఉంటున్నాయనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇటీవల కాలంలో గృహ హింస ఫిర్యాదుల విషయంలో చాలా మంది గృహిణులు తమ భర్త,

మిగతా 2

## రాహుల్‌పై ఇండియా నేతల మాటల దాడి



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పతనం దిశగా వడివడిగా అడుగులు వేస్తున్న దరిమిలా.. ఈ ప్రభావం కాంగ్రెస్ అగ్రనాయకుడు, ఎంపీ.. రాహుల్‌గాంధీపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండియా కూటమి.. విచ్ఛిన్నం దిశగా అడుగులు వేసేందుకు రెడీ అయింది. అంతేకాదు.. ఇండియా కూటమి నాయకులు రాహుల్‌ను అసమర్థుడని.. చెత్త నాయకుడని తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి బీజేపీ కంటే.. రాహులే

మిగతా 2

### ఢిల్లీ సీఎం రేసులో

## పర్వేష్ వర్మ ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దూసుకుని పోతుంది. కాషాయం ప్రభంజం ముందు ఆప్ నిలువలేక చతికిలపడింది. సాక్ష్యాత్తూ ఆప్ అధినేత ఢిల్లీ మాజీ సీఎం అయిన అరవింద్ కేజ్రీవాల్ ఓటమిని చవి చూడడం ఆశ్చర్యం కలిగించింది. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అరవింద్ కేజ్రీవాల్ ని 12 వేల ఓట్ల తేడతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ ఓడించారు. దాంతో పర్వేష్ వర్మ పేరు మారుమోగుతోంది. అంతే కాదు జెయింట్ కిల్లర్ గా రికార్డుకు ఎక్కిన ఆయనే ఢిల్లీకి కాబోయే సీఎం అని అంటున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ని ఓడించిన అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్ షాని ప్రవేష్ వర్మ కలవడం రాజకీయంగా చర్చనీయాంశం

మిగతా 2



# ఎర్రకోటపై కాషాయం రెపరెపలు

- బీజేపీకి భారీ ఆధిక్యం ...కాంగ్రెస్ ఖేల్ ఖతం..
- బీజేపీకి 46.69 శాతం ఓటు షేర్ ...ఆప్ కి 43.44 శాతం ఓటు షేర్
- బీజేపీ విజయం.. మోడీ విజయం : బాబు, పవన్ రియాక్షన్
- సంచలన సర్వే సంస్థ కేకే.... ఢిల్లీలో రివర్స్ అలా ఏలా?
- ఎగ్జిట్ పోల్స్.. 'ఎగ్జాక్ట్' పోల్స్.. ఎవరు నెగ్గారు?

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పూర్తిస్థాయి మెజారిటీని ప్రదర్శించింది. ప్రస్తుతం బీజేపీ 48 స్థానాల్లో ఆధిక్యం కొనసాగుతోంది. మొత్తం 70 స్థానాలకు గాను మేజిక్ ఫిగర్ 36 గా ఉంది. బీజేపీ ఇప్పటికే 48 స్థానాల్లో విజయం దిశగా దూసుకెళ్తోంది. దీంతో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ దేశరాజధానిలో కాషాయం జెండా ఎగురవేయనున్నట్లు తెలుస్తోంది. 2020 ఎన్నికల్లో బీజేపీ కేవలం 8 సీట్లకే పరిమిత మైంది. ఈ సారి మాత్రం భారీ ఆధిక్యం వచ్చింది. గత ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి 62 సీట్లు దక్కాయి. 53.57శాతం ఓట్లు రాబట్టింది. బీజేపీ 38.51శాతం ఓట్లు దక్కాయి. 2020 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదు. 4.26శాతం ఓట్లు వచ్చాయి. 2015

మిగతా 2

### బెంగళూరు

## పర్యటనలో జగన్

### 'జగన్ 2.0'పై నెటిజన్ల కామెంట్లు!



**బెంగళూరు :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఇటీవలే లండన్ ట్రిప్ ముగించుకుని ఆంధ్రకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. ఇకపై చంద్రబాబు పాలనలో మన పార్టీ కార్యకర్తల వేధింపులన్నీ చూస్తున్నానని.. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రకటించారు! ఇదే సమయంలో... విజయసాయిరెడ్డి లాంటి కీలక వ్యక్తి పార్టీని వీడటంపైనా ప్రశ్నిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. దీనిపై సాయిరెడ్డి నుంచి కౌంటర్ వచ్చేసిందనే చర్చ తెరపైకి వచ్చింది. మరోపక్క గత ప్రభుత్వలో అత్యంత కీలక నేతగా పేరొందని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మిగతా 2

## రూటు మార్చిన చంద్రబాబు

### బడ్జెట్ ప్రతిపాదనలు, రైతులుభరోసా, మహాశక్తి పథకాలపై క్లారిటీ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో రాజకీయంగా ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సీఎం చంద్రబాబు సిద్దమయ్యారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది. ఆర్థికంగా సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. సూపర్ సిక్స్ హామీ ల అమలు పైన ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ఈ క్రమంలో చంద్రబాబు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పథకాల అమలుకు నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 28న ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టే 2025–26 వార్షిక బడ్జెట్ పైన భారీ అంచనాలు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తి స్థాయి తొలి బడ్జెట్ ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 28న బడ్జెట్ ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసుకుంది. జూన్ లో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వం.. నవంబర్ లో పూర్తి స్థాయి అంచనా లతో బడ్జెట్ ను సభలో ఆమోదించింది. ఇప్పుడు వార్షిక బడ్జెట్ ను సభ ముందుకు తీసుకొస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటుగా పాలనా పరంగా ప్రాధాన్యతలను ఖరారు చేస్తూ బడ్జెట్ లో ప్రభుత్వం ప్రతిపాదనలు చేసేందుకు సిద్దమైంది.

**బడ్జెట్ ప్రతిపాదనలు :** అమరావతి, పోలవరం కు కేంద్రం నుంచి రుణాలు – నిధులు ఖాయం కావటంతో బడ్జెట్ లో ఈ రెండు ప్రాజెక్టుల పైన ఎలాంటి అంచనాలు ప్రతిపాదిస్తారనేది కీలకంగా మారుతోంది. అదే విధం గా సంక్షేమ పథకాల అమలు విషయంలోనూ నిధుల కేటాయింపు ఈ బడ్జెట్ లో చేయాల్సిన అవసరం ఉంది. భారీ ఖర్చుగా చెబుతున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తో పాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో మరో కీలకమైనదిగా భావిస్తున్న ప్రతీ మహిళకు నెలకు

మిగతా 2

### అబద్ధం చెప్పాలని విజయసాయిపై

## జగన్ ఒత్తిడి

### విజయసాయిరెడ్డి -షర్మిల భేటీ వెనుక సీక్రెట్ ఏంటి.. ఓపెన్ అయిన షర్మిల



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మాజీ వైసీపీ నేత విజయసాయి రెడ్డి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన సాయిరెడ్డి

మిగతా 2

## విద్యుత్తుశాఖ నెపంతో ఆర్ అండ్ బీ చెట్ల అక్రమ నరికివేత



3

## ఇన్ఫోసిస్ ఐ.టి రంగంలో ఆదిత్య విద్యార్థులదే!



3

## పుల్లారావుకు రజిని వార్నింగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తనపై అక్రమ కేసు నమోదు చేశారంటూ మాజీ మంత్రి విడదల రజిని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుట్రతో తనతోపాటు తన కుటుంబ సభ్యులపైనా అక్రమ కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. తనకే కాదు ఎమ్మెల్యే పుల్లారావుకు కుటుంబం ఉందన్న విషయం గుర్తించుకోవాలని.. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి విడదల రజిని ఫైర్

మిగతా 2

## వైసీపీలోకి ఉండవల్లి.. ముహూర్తం ఫిక్స్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగన్ లక్ష్యంగా కూటమి పార్టీల నేతలు వ్యూహాలు అమలు చేస్తున్నారు. అటు జగన్ ప్రభుత్వం పైన విమర్శల తీవ్రత పెంచారు. వైఎస్సార్ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేతలు ఇప్పుడు వైసీపీ బాట పడుతున్నారు. తాజా గా మాజీ మంత్రి శైలజానాథ్ వైసీపీలో చేరారు. ఇప్పుడు ఉండవల్లి అరుణ్ కుమార్ సైతం వైసీపీలో చేరుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ మేరకు చర్చలు పూర్తయినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి మరి కొందరు సీనియర్లు సైతం వైసీపీలోకి రానున్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. ఎన్నికల్లో ఓడిన తరువాత జగన్

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ట్రంప్ వికృత పోకడలు

అందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెదొక దారి అన్నట్టుగా ఉంది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీరు. రెండవ సారి అధ్యక్ష పీఠాన్నధిష్ఠించిన ట్రంప్ మొదటి వారం రోజుల్లోనే పచ్చిగా తన మితవాద అజెండాను ముందుకు తెచ్చారు. అందులో ముఖ్యమైనది వలసదారులను దేశం నుంచి అవమానకరమైన రీతిలో పంపించేయడం. ఇంతకాలం అమెరికా ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు కల్పించడంలో కీలకంగా వ్యవహరించిన వలసదారులను వెలివేయాలని చూడడం తెలివితక్కువతనం అనుకోవాలా? మూర?త్వం అనుకోవాలా? అతి తక్కువ జీతాలతో రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసిన వలసదారులను దేశం పైకి దండెత్తిన ఆక్రమణ దారులుగా చిత్రించడం ట్రంప్‌కే చెల్లింది. బ్రెజిల్‌కు చెందిన 88 మంది వలసదారులను చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లు వేసి పంపిన తీరుపై ప్రపంచవ్యాపితంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. బాత్‌రూమ్‌కు సైతం వెళ్లే పరిస్థితి లేకుండా మంచినీళ్లు సైతం ఇవ్వకుండా ఎసి నిలిపివేసి వలసదారులను ఉగ్రవాదులు, నేరస్తుల్లా ట్రీట్ చేయడం అత్యంత గర్హనీయం. రెడ్ ఇండియన్లను తరిమేసి యూరప్ తదితర దేశాలకు చెందిన శ్వేత జాతీయులు అక్కడ పాగా వేశారు. ఆఫ్రికన్ దేశాల నుంచి బానిసలను తీసుకొచ్చి వారితో వెట్టి చాకిరీ చేయించుకున్న చరిత్ర అమెరికాది. దాదాపు 35 కోట్ల యుఎస్ఎ జనాభాలో మూడు కోట్ల మంది వరకూ వలసదారులే. ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ తాత ఫ్రెడరిక్ ట్రంప్ కూడా బవేరియా, జర్మనీ మూలాలుండి వలస వచ్చిన వాడే. విద్వేష విషం చిమ్మే మితవాదమే అజెండాగా కలిగిన రిపబ్లికన్ పార్టీ తరపున ఎన్నికైన ట్రంప్ మహా కుబేర సామ్రాజాన్ని సృష్టించేందుకు వలసదారుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు.. అధికారంలోకి వచ్చిన వెంటనే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన కార్యనిర్వాహక ఉత్తర్వుల పట్ల అమెరికా లోపల, వెలుపల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 1868లో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా అమలులోకి వచ్చిన చట్టం ప్రకారం అమెరికాలో జన్మించిన వారికి జన్మతహ పౌరసత్వం లభిస్తుంది. ఈ చట్టాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమంటూ సియాటెల్, వాషింగ్టన్ కోర్టులు ఇప్పటికే నిలిపివేశాయి. 22 రాష్ట్రాలు, 200కిపైగా కార్మిక సంఘాలు ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కోర్టులను ఆశ్రయించాయి. ట్రంప్ ఆదేశాలు అమలు కావాలంటే ఇవన్నీ తేలి సుప్రీంకోర్టు కూడా ఆమోదించాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యేది కాదని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. వలసదారులను తీవ్ర అభద్రతకు గురిచేసి, తద్వారా మరింత కారుచౌకగా వారి శ్రమను కార్పొరేట్ సంస్థలు దోచుకోవడం అంతర్లీనంగా ఉన్న పన్నాగం. అక్కడి కార్మిక, ఉద్యోగ సంఘాలు సైతం ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఈ పరిణామాలతో తెలుగు వారు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక ప్రకారం 2024 నాటికి ఏడు లక్షల 25 వేల మంది భారతీయులు అమెరికాలో ఉన్నారు. వారిలో 20 వేల మందికి పైగా సరైన పత్రాలు లేకుండా ఉంటున్నారని అంచనా. మైడియర్ ఫ్రెండ్ అంటూ ప్రధాని మోడీ ట్రంప్‌ను అభినందించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## బైడెన్ పై ప్రతీకారం.. ట్రంప్ సంచలన నిర్ణయం!

తాజాగా.. ఆయన ప్రతీకార చర్యలకు కూడా దిగిపోయారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించారు. నన్ను ఏడిపించారు. బాధపెట్టారు. కాబట్టి.. ఇప్పుడు అవన్నీ ఆయన అనుభవించాలి అని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. పైగా.. మతిమరుపు మేధావి అంటూ.. బైడెన్‌ను ఎద్దేవా చేశారు. మాజీ అధ్యక్షులకు ఉన్న అధికారాల్లో కోత పెట్టారు. దీనిలో కీలకమైంది.. దేశ ఇంటెలిజెన్స్ వ్యవహారాలను తెలుసుకునే అధికారం. హక్కు. ఇవి రాజ్యాంగపరంగా.. మాజీ అధ్యక్షులకు దక్కేవే.

## గృహహింస కేసుపై సుప్రీం కీలక వ్యాఖ్యలు!

అత్తమామలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లుగా ఉంటున్నాయనే చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఈ గృహ హింస ఫిర్యాదులపై సునిశిత పరిశీలనతోనే చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇదే సమయంలో.. ప్రధానంగా నిందితుడి కుటుంబ సభ్యులందరినీ ముకుమ్మడిగా కేసుల్లో భాగస్వాములను చేయడం తగదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం తెలిపింది. విచక్షణారహితంగా కుటుంబ సభ్యులందరినీ కేసుల్లో ఇరికించడం కఠినమైన గృహ హింస చట్ట నిబంధనలను దుర్వినియోగం చేయడమేనని పేర్కొంది.

## రాహుల్‌పై ఇండియా నేతల మాటల దాడి

కారణమయ్యారన్న వాదన ఇండియా కూటమి నుంచి బలంగా వినిపిస్తుండడం గమనార్హం. జాతీయస్థాయిలో పొత్తు పెట్టుకుంటాము.. ప్రాంతీయ స్థాయి లో పోట్లాడుకుంటాము.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. మధ్య, చివరలోనూ.. రాహుల్ వ్యాఖ్యానించారు. దీని అప్పట్లోనే కొందరు తప్పు బట్టారు. ముఖ్యంగా బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ నిప్పులు చెరిగారు. ఇప్పుడు ఈ జాబితాలో జమ్మూకాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా చేరిపోయారు. వీరంతా కాంగ్రెస్‌ను నిన్న మొన్నటి వరకు సమర్థించిన వారే. కానీ, ఢిల్లీ ఎన్నికల విషయంలో రాహుల్ గాంధీ తీసుకున్న స్టాండును వారు తీవ్రంగా దుయ్యబట్టారు.

## ఢిల్లీ సీఎం రేసులో పర్వేష్ వర్మ?

అయింది. ఢిల్లీలో కాబోయే సీఎం గా ఆయన పేరు ప్రచారంలో ఉంది. అంతే కాదు కేంద్ర బీజేపీ పెద్దలు కూడా ఆయనకే చాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు ఇక పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ సాదా సీదా నాయకుడు కాదు, ఆయనది రాజకీయ కుటుంబం. ఆయన తండ్రి సాహిబ్ సింగ్ వర్మ ఢిల్లీకి నాలుగో సీఎం గా పనిచేశారు. ఆయన 1996 నుంచి 1998 దాకా రెండేళ్ల పాటు సీఎం గా ఉన్నారు. ఆయన బీజేపీలో కీలకమైన నాయకుడు, జాతీయ పార్టీకి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.

## పర్యటనలో జగన్

చుట్టూ ఉచ్చు బిగిస్తుందనే చర్చ నడుస్తోంది. ఇక తాజాగా విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పరిస్థితి ఇప్పుడు ఇరకాటంలో పడిందని అంటున్నారు. తాజాగా ఎంవీవీకి, ఆడిటర్ జీవీకి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్ కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. మరోపక్క లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి పేరు వినిపిస్తోందని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ బెంగళూరు పర్యటనకు వెళ్లారనే విషయంపై నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారని అంటున్నారు.

## కాషాయం రెపరెపలు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 67 సీట్లు దక్కాయి. బీజేపీకి కేవలం 3 సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి 54.3శాతం దక్కింది. బీజేపీకి 32.2శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఖాతా తెరవలేదు. ఆ పార్టీకి 9 శాతం ఓట్లు దక్కాయి.

కాంగ్రెస్ ఖేల్ ఖతం... ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖేల్ ఖతం అయినట్లే అని రాజకీయ నిపుణులు చర్చిస్తున్నారు. ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన 1952-2020 మధ్య 8 సార్లు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ 4 సార్లు మాత్రమే గెలిచింది. గత మూడు ఎన్నికల్లో కనీసం ఖాతా తెరవలేక పోయింది. 2015, 2020 ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయింది. ఈ ఎన్నికల్లోనూ అదే సీన్ రిపీట్ అయ్యేలా కనిపిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ఒకే చోట లీడింగ్ లో కొనసాగుతోంది. కౌంటింగ్ ముగిసేనాటికి ఆ ఒక్కసీటు కూడా డౌటే అని వినిపిస్తోంది.

**జస్ట్ మూడు శాతమే ... బీజేపీకి రెట్టింపు సీట్లు!**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గ్రాండ్ విక్టరీని నమోదు చేసుకుంది. డెబ్బయి అసెంబ్లీ సీట్లలో బీజేపీ మూడింట రెండు వంతులను సాధించి హస్తిన పీఠం అందుకుంటోంది. ఇదిలా ఉంటే ఈసారి ఎన్నికల్లో బీజేపీ తన ఓటు షేరుని పెంచుకుంది. బీజేపీకి 46.69 శాతం ఓటు షేర్ వస్తే ఆప్ కి 43.44 శాతం ఓటు షేర్ వచ్చినట్లుగా తె%ఖు%లుస్తోంది. కాంగ్రెస్ కి. 6 శాతం పైగా ఓటు షేర్క్ దక్కితే ఇతరులకు మూడు శాతం ఓటు షేర్ లభించింది. ఇక చూస్తే బీజేపీకి ఆప్ కి మధ్యన కేవలం మూడు శాతం ఓటు షేర్ తేడా మాత్రమే ఉంది. ఇక కాంగ్రెస్ చూస్తే ఏకంగా ఆరు శాతం పైగా ఓట్లు తీసుకుంది. అంటే కాంగ్రెస్ ఆప్ పొత్తులు పెట్టుకుంటే కచ్చితంగా బీజేపీకి ఇబ్బంది ఏర్పడేది అని అంటున్నారు. అయితే అవన్నీ ఊహాజనితమైన అంశాలు అని బీజేపీ కొట్టి పారేస్తోంది. ఇక ఆప్ పట్ల వ్యతిరేకత నుండై పదేళ్ళ పాలన తరువాత యాంటీ ఇంకెంబెన్సీ ఉందని అదే ఫలితాలలో ప్రతిఫలించింది అని అంటున్నారు. కాంగ్రెస్ కనుక ఆప్ తో కలిస్తే ఆ వ్యతిరేకతతో కాంగ్రెస్ ఓటు షేర్ కూడా తగ్గేది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఆప్ ని ఈసారి మధ్యతరగతి తో పాటు చాలా వర్గాలు నెత్తిన పెట్టుకోలేదు. ఆప్ కి అసలైన ఓటు బ్యాంకు మిడిల్ క్లాస్. వారే ఎదురు తిరిగేసరికి ఆప్ నీరు కారింది అని అంటున్నారు. దాంతో ఆప్ ఈసారి చాలా చోట్ల ఓటమి పాలు కావాల్సి వచ్చింది. మరో వైపు చూస్తే బీజేపీ ఒక పద్ధతి ప్రకారం చేసిన ప్రచారం కూడా కాషాయం పార్టీకి అనుకూలించింది అని చెప్పాలి. బీజేపీ 1993లో గెలిచి 1998లో అధికారం పోగొట్టుకుంది. ఆ తరువాత నుంచి ఇప్పటికి 27 ఏళ్ళ పాటు అధికారం రుచి చూడలేదు. దేశంలో బీజేపీ గెలిచినా ప్రధాన్ సహా కేంద్ర మంత్రులు అంతా ఉండే ఢిల్లీలో మాత్రం పాలన వేరే వారి చేతులలో ఉండేది. బీజేపీకి ఇది ప్రతిష్టగా మారింది. ఎందుకు గెలవలేకపోతున్నామన్నది ఒక కసిగా మారి ఢిల్లీ పీఠాన్ని ఈసారి బద్ధలు కొట్టాల్సిందే అన్న నిర్ణయానికి వచ్చింది. ఇక కేజ్రీవాల్ చూస్తే ఆయన పరిపాలన పట్ల కొన్ని వర్గాలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు అన్నది ఫలితాలను బట్టి అర్థం అవుతోంది. కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన తప్పులకు భారీ మూల్యం చెల్లించుకున్నారు అని అంటున్నారు. ముఖ్యమంత్రిగా పనిచేయడానికి ప్రజలు అవకాశం ఇస్తే ఆయన బీజేపీ పెద్దల మీద కేంద్ర ప్రభుత్వంతో జాతీయ స్థాయిలో వివాదాలకు దిగడం పట్ల కూడా జనాలు వ్యతిరేకంగా ఉన్నారని అంటున్నారు కేంద్రంతో సయోధ్యగా ఉండి అభివృద్ధి చేయాల్సింది వారితో విభేదించి అభివృద్ధి బలి పెట్టారన్న చర్చ కూడా సాగింది. దాంతో లెఫ్టినెంట్ గవర్నర్ సహకరించడం లేదు అని కేజ్రీవాల్ చెప్పిన మాటలను జనాలు విశ్వసించలేదు అని అంటున్నారు. దాంతో పాటు బీజేపీ ఎటూ కేంద్రంలో ఉంది. ఢిల్లీలో కూడా అదే పార్టీని తెచ్చుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది కదా అన్న ఆలోచనతోనే ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారని అంటున్నారు. ఢిల్లీలోనూ కేంద్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ అన్న బీజేపీ నినాదానికి సగటు ఓటరు ఎట్రాక్ట్ అయ్యారని కూడా అంటున్నారు. అయితే ఇంతటి వ్యతిరేకతలోనూ ఆప్ 43 శాతం ఓటు షేరుని తెచ్చుకోవడం మామూలు విషయం కాదనే అంటున్నారు.

**ఢిల్లీ విజయంపై బాబు, పవన్ రియాక్షన్ :** ఈ విజయంలో ఎన్డీయే కూటమి భాగస్వామిగా టీడీపీకి కూడా భాగం ఉంది. సీఎం చంద్రబాబు ఢిల్లీలో పర్యటించి.. తెలుగువారు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. బీజేపీని గెలిపించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ఆయన ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో బీజేపీ గెలుపు గుర్రం ఎక్కింది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. బీజేపీ విజయం.. మోడీ విజయం అంటూ.. ఆయన వ్యాఖ్యానించారు. మోడీ విజన్, వికసిత భారత్ లక్ష్యాలకు.. ఢిల్లీ ప్రజలు ఆమోదముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రధాని మోడీపై ఉన్న నమ్మకంతోనే ఢిల్లీ వాసులు ఆయనకు అధికారం కట్టబెట్టారని తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడు ఈ దేశానికి ఉన్నాడని.. అదేవిధంగా సరైన సమయంలో ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజలందరి ఆత్మగౌరవానికి ఈ విజయం ప్రతీకని అభివర్ణించారు. ఏపీలో ఎన్నికల గురించి కూడా ప్రస్తావించిన చంద్రబాబు.. ఏపీలో ప్రజలు ఇచ్చిన తీర్పు మాదిరిగానే ఢిల్లీ ప్రజలు కూడా తీర్పు చెప్పారని అన్నారు. అవినీతి, అక్రమాలు, భవంతుల రాజకీయాలను ప్రజలు ఇక్కడ తిరస్కరించారని.. అదేవిధంగా ఢిల్లీ ప్రజలు కూడా అవినీతి, అక్రమాలను సహించలేదన్నారు. ఏపీ, ఢిల్లీలో గత ప్రభుత్వాలు అమలు చేసిన విధానాలను ప్రజలు తిరస్కరిం చారని.. అభివృద్ధికే మొగ్గు చూపించారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గత ప్రభుత్వాలు పనిచేయలేదని చెప్పారు. రెండు రాష్ట్రాల ప్రజలు తమ తప్పులు తెలుసుకుని.. ఎన్నికల రూపంలో సరిదిద్దుకున్నారని చంద్రబాబు తెలిపారు. గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. పవన్ స్పందన ఇదీ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఢిల్లీ విజయాన్ని మోడీ విజయంగా పేర్కొన్నారు. వికసిత భారత్ లక్ష్యానికి అనుగు ణంగా మోడీ వెంటే తామున్నామని ఢిల్లీ ప్రజలు నిరూపించారని తెలిపారు. విజన్-2047 లక్ష్యాల సాధనకు ఇది మరింత దన్నుగా నిలుస్తుందని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కారుతో ఢిల్లీ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. ఇది ఢిల్లీ ప్రజల విజ్ఞత, విజన్‌కు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇదే సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపైనా పవన్ అభినందనలు కురిపించారు. ఆయన కృషి, చాతుర్యం ఢిల్లీ ఎన్నికల్లో ఫలించిందని పేర్కొన్నారు.

**సంచలన సర్వే సంస్థ కేకే.... ఢిల్లీలో రివర్స్ అలా ఏలా?**

దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూసిన రాజధాని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ సమయంలో పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను దాదాపుగా నిజం చేస్తూ ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో భాగంగా... భారతీయ జనతా పార్టీ 48 స్థానాల్లో గెలిచి విజయబావుటా ఎగురవేయగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష పాత్ర పోషించబోతోంది. ఇక కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవని పరిస్థితిలో నిలవడం గమనార్హం. ఈ విషయంలో కూడా చాలా ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు దగ్గరగానే ఫలితాలు వెలువడ్డాయి. ఆ సంగతి అలా ఉంటే... 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో.. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో సంచలనం సృష్టించిన కేకే సర్వే ఫలితాలు ఢిల్లీ ఎన్నికల్లో రివర్స్ అయ్యాయనే విషయం ఇప్పుడు వైరల్ గా మారింది. ఆ స్థాయిలో పేరు సంపాదించుకున్న కేకే సర్వే సంస్థ.. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపైనా అంచనాలు వెల్లడించిందనే విషయం ఆసక్తిగా మారింది. ఇందులో భాగంగా.. ఢిల్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ సుమారు 44 సీట్ల వరకూ గెలుచుకునే అవకాశం ఉందని.. భారతీయ జనతాపార్టీ దాదాపు 26 సీట్ల వరకూ దక్కించుకునే అవకాశం ఉందని కేకే సర్వే అంచనా వేసింది! దీంతో... అప్పటి వరకూ బీజేపీకి అనుకూలంగా కనిపించిన ఎగ్జిట్ పోల్స్ అంచనాల నడుమ ఆసక్తికర చర్చ మొదలైంది.

**ఎగ్జిట్ పోల్స్.. 'ఎగ్జాక్ట్' పోల్స్.. ఎవరు నెగ్గారు?**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిఈ నెల 5న జరిగిన పోలింగ్ అనంతరం.. పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను వెలువరించాయి. 99 శాతం సర్వే సంస్థలు.. బీజేపీ వైపే మొగ్గు చూపాయి. అయితే.. కేకే సహా మరో సంస్థ మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ మూడో సారి కూడా విజయం దక్కించుకుంటుందని చెప్పాయి. అయితే.. అసలు ఫలితం తాలూకు కౌంటింగ్ జరుగుతున్న క్రమంలో ఎగ్జిల్ పోల్స్ ఎగ్జాక్ట్ పోల్స్ అయ్యాయా? అని చూస్తే.. 99 శాతం సర్వే సంస్థలు చెప్పిన విషయం వాస్తవమైంది. అయితే.. ఇక్కడ కూడా.. కాంగ్రెస్‌కు 1 లేదా 2 స్థానాలు వస్తాయని అన్ని సర్వేలు చెప్పుకొచ్చాయి. ఈ విషయంలో మాత్రం ఈ సంస్థలు తప్పులో కాలేసినట్టు ఓట్లను బట్టి తెలుస్తోంది. పీపుల్స్ పల్స్- కొడిమో సర్వే ప్రకారం.. బీజేపీ 51-60, ఆప్ 10-19 సీట్లు గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. దీనిలో బీజేపీ 45 సీట్లలో విజయం దక్కించుకుంది. సో.. ఈ లెక్కల ఎక్కువగానే ఉన్నా.. సర్వే సంస్థ అంచనాలు తప్పలేదు. ఇక, చాణక్య స్ట్రాటజీస్ సంస్థ బీజేపీ 39 నుంచి 44 స్థానాల్లో విజయం దక్కించుకుని అధికారం చేపట్టే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం అంచనాను బీజేపీ దాటేసి 46 స్థానాలను కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇక, ఆమ్ ఆద్మీ కేవలం 25 నుంచి 28 స్థానాలకే పరిమితం కానుందని చెప్పినా.. ఈ లెక్క కూడా.. 24-25 మధ్య ఊగిసలాడుతోంది. అదేసమయంలో కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు గెలిచే ఛాన్స్ ఉందని ఈ సంస్థ పేర్కొంది. కానీ.. కాంగ్రెస్ తుడిచి పెట్టుకుపోయింది. సో.. ఈ సర్వే ఫలితాలు.. బాగానే ఉన్నా.. మిశ్రమంగానే ఉన్నాయని చెప్పాలి.

## రూటు మార్చిన చంద్రబాబు

రూ 1500 అమలు విషయం పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**రైతులు - మహిళల కోసం :** తల్లికి వందనంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ లెక్కన ఎంత మేర ఖర్చు అవుతందునే అంచనాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. సుమారు రూ 10 వేల కోట్ల వరకు అవసరం అవుతుందనేది ఏపీ అధికారుల అంచనా. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతీ రైతుకు రూ 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. పీఎం కిసాన పథకం కింద ఇస్తున్న రూ 6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేలు కలిపి ఈ పథకం అమలు చేయనుంది. విడతల వారీగా అమలు దిశగా కసరత్తు చేస్తున్న ట్లు తెలుస్తోంది. ఈ పథకం కోసం నిధుల కేటాయింపుతో పాటుగా అమలు పైన బడ్జెట్ లో స్పష్టత ఇచ్చే విధంగా కసరత్తు చేస్తున్నారు.

**కేటాయింపులు ఎలా :** ఇప్పటికే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం మే నెలలో.. జూన్ లో తల్లికి వందనం అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. మత్స్యకార భరోసా నిధులను సైతం అదే సమయం లో విడుదల చేయాలని భావిస్తోంది. వీటితో పాటుగా ఫీజు రీయంబర్స్ మెంట్ .. ఉద్యోగుల పెండిం గ్ నిధుల విడుదల గురించి బడ్జెట్ లో ప్రతిపాదించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక, సాగు నీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు పైన అధికారులకు ప్రతిపాదనలు అందాయి. పెరగని రెవిన్యూ.. పెరుగుతున్న అప్పుల వేళ ఆర్థిక నిర్వహణ భారంగా మారుతోంది. దీంతో.. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

**పథకాలపై క్లారిటీ :** ఇవాళ వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ జయకేతనం ఎగురవేసింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలన్న ఆప్ కలల్ని కాషాయ దళం కల్లలు చేసింది. ఈ నేపథ్యంలో బీజేపీకి మిత్రపక్షమైన టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన పథకాల హామీల్ని అమలు చేయడం లేదని విమర్శలు ఎదురవుతున్న వేళ చంద్రబాబు కామెంట్స్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇవాళ ఢిల్లీ ఎన్నికల ఫలితాలు, తాను ప్రచారం చేసిన ఎన్డీయే మిత్రపక్షం బీజేపీ ఘనవిజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాన్ని స్వాగతించిన చంద్రబాబు.. అదే సమయంలో తాయిలాలతో ఓటర్లను ఆకట్టుకోవాలన్న కేజ్రీవాల్ వ్యూహం విఫలమైందని విశ్లేషించారు. దీన్ని ప్రస్తావిస్తూ.. ఢిల్లీలో బటన్ నొక్కుడు విధానం సక్సెస్ కాలేదని చంద్రబాబు తేల్చిచెప్పేశారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీతో పాటు ఆప్ కూడా భారీగా సంక్షేమ పథకాల హామీలు ఇచ్చాయి. అయితే అప్పటికే ఆప్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్న ఓటర్లు బీజేపీకి ఘన విజయం కట్టబెట్టారు. ఇందులో పథకాల హామీల్ని సైతం వారు పట్టించుకోలేదు. కానీ చంద్రబాబు మాత్రం పథకాల అమలుకు ప్రయత్నించిన ఆప్ మోడల్ ను జనం తిరస్కరించారంటూ పేర్కొన్నారు. అంతే కాదు ఏపీలోనూ గతంలో ఈ బటన్ మోడల్ ఫెయిల్ అయిందని గుర్తుచేశారు. తద్వారా రాష్ట్రంలో పథకాల స్థానంలో అభివృద్ధిపై ఫోకస్ పెట్టాలన్న తన ఆలోచనను అలా సమర్థించుకున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేయడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో చంద్రబాబు వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.

**ఢిల్లీ ఫలితంతో చంద్రబాబు నిర్ణయంలో మార్పు..!?** ఢిల్లీలో బీజేపీ అధికారం దక్కించుకుంది. 27 ఏళ్ల తరువాత తిరిగి ఢిల్లీ పగ్గాలు దక్కాయి. ఆప్ ముఖ్య నేతలకు ఓటర్లు షాక్ ఇచ్చారు. కేజ్రీవాల్ తో సహా ముఖ్య నేతలు ఓటమి బాట పట్టారు. కాంగ్రెస్ నామ మాత్రపు పోటీ కూడా ఇవ్వలేదు. ఇదే సమయంలో బీజేపీకి వరుసగా దక్కుతున్న విజయాలతో కొత్త జోష్ కనిపిస్తోంది. ఎన్డీఏ భాగస్వామి పక్ష నేత ఏపీ సీఎం చంద్రబాబు ఈ ఫలితాల పైన ఆసక్తి కర విశ్లేషణ చేసారు. ఏపీతో పోల్చుతూ ఓటర్ల మూడ్ వివరించారు. కీలక అంశాలను ప్రస్తావించారు. మోదీ పై ప్రశంసలు ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పైన సీఎం చంద్రబాబు స్పందించారు. లీడర్ కరెక్ట్ గా ఉంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఢిల్లీ లో బీజేపీ విజయం చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతదేశం అని చెప్పుకోవడం గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. ఢిల్లీ లో వాయు కాలుష్యం.. రాజకీయ కాలుష్యం ఎక్కువగా ఉందని చంద్రబాబు విశ్లేషించారు. ఒక్కోసారి పరిస్థితి తారుమారు అవుతుందని వ్యాఖ్యానించారు. ఇందుకు ఉదాహరణ ఢిల్లీ ఫలితాలు నిలుస్తాయన్నారు. ప్రధాని మోడీ పైన నమ్మకం తోనే ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారని వివరించారు. ఢిల్లీలో అలా .. ఏపీలో ఇలా మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన చంద్రబాబు.. సరైన సమయంలో సరైన నేత నాయకత్వం దేశానికి దక్కిందని పేర్కొన్నారు. సంక్షేమం ఇస్తున్నామని మాయ మాటలు చెబుతున్నారని.. బటన్ నొక్కుతున్నామని చెబుతూ అవినీతి చేసారని ఆరోపించారు. ఏపీకి ఢిల్లీకి దగ్గర పోలికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఢిల్లీలో హై ఫొల్యూషన్ ఉందని చెప్పిన చంద్రబాబు...ఢిల్లీ టోటల్ ఫెయిల్యూర్ మోడల్ ఉందని వివరించారు.

## జగన్ ఒత్తిడి

పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలోనే ఆయన జగన్ సోదరి, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో భేటీ కావడం సంచలనంగా మారింది. హైదరాబాద్‌లో షర్మిల ఇంటికి వెళ్లి.. దాదాపు 3 గంటలపాటు సమావేశం అయ్యారు. తాజాగా విజయసాయిరెడ్డితో భేటీ గురించి షర్మిల స్పందించారు. విజయసాయిరెడ్డితో చాలా విషయాలు మాట్లాడానని.. ఆయన జగన్ వల్ల పడిన ఇబ్బందుల్ని చెప్పారని షర్మిల వ్యాఖ్యానించారు. షేర్లు తనకే చెందాలని, తనపై, తన తల్లిపై జగన్ కేసు పెట్టారని గుర్తు చేశారు. అప్పట్లో తాను చెప్పిన మాటలు అబద్ధాలు అని జగన్.. విజయసాయిరెడ్డితో చెప్పించారన్నారు. సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అసత్యం అని చెప్పారు. విజయసాయిరెడ్డిని పిలిపించి 40 నిమిషాల పాటు.. ఎలా చెప్పాలి, నాకు వ్యతిరేకంగా ఏం మాట్లాడాలో జగనే చెప్పారు. అంత చెప్పినా విజయసాయి రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టకపోవడంతో జగన్ ఆయనపై సీరియస్ అయ్యారట. ఆ విషయాలన్నీ విజయసాయిరెడ్డి నాకు చెప్పారు. అవి విన్నాక నాకు ఏడుపొచ్చేసిందని వైఎస్ షర్మిల వివరించారు. మరోవైపు జగన్ ఇటీవల క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారు. అసలు క్యారెక్టర్ అంటే ఏమిటో జగన్ మరిచిపోయారు. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి చేశారు. నా పరువు పోతుంది.. వదిలేయండి అన్నా.. అని చెప్పినా జగన్ ఊరుకోలేదు. ఏ అబద్ధం ఎలా చెప్పాలో జగన్ చెబితే.. విజయసాయిరెడ్డి రాసుకున్నారట. జగన్, అతని భార్య ఎంత దిగజారిపోయారో బైబిల్ ముందు కూర్చుని ఆలోచన చేయాలన్నారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఎంత అసహ్యంగా ఉంటుందో.. జగన్ చెబితే అలా ఉంది. జగన్‌కు విశ్వసనీయత, విలువలు ఏ మాత్రం లేవని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి ప్రయాణం ఏమిటో తనకు తెలియదని షర్మిల స్పష్టం చేశారు. దీంతో ఓ వైపు అధికారంలో ఉన్న కూటమి.. మరోవైపు సొంత చెల్లితో వైరంతో నలిగిపోతున్న జగన్ కి.. అత్యంత ఆప్తులు కూడా దూరం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## పుల్లారావుకు రజిని వార్నింగ్

అయ్యారు. కూటమి ప్రభుత్వం తనను టార్గెట్ చేయడాన్ని ఆమె సహించలేకపోతున్నారు. అక్రమ కేసులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలతో సంబంధంలేని తన వాళ్లను కేసుల్లో ఇరికిస్తున్నారని విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఏడేళ్ల రాజకీయ అనుభవం ముందు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాతికేళ్ల రాజకీయ అనుభవం ఎందుకూ పనికిరాదని అన్నారు. "తనకు ఇంకా నాలుగేళ్ల అధికారం ఉందని ఎమ్మెల్యే పుల్లారావు అనుకుంటున్నారు. మమ్మల్ని (వైసీపీ నేతలు, కార్యకర్తలు) వేధించొచ్చని అనుకుంటున్నారు. కానీ, నాకు ఇంకా వయసు ఉంది. మరో 30 ఏళ్లు ... దేవుడు కరుణిస్తే 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా అప్పుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా, వదిలేది లేదంటూ" స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు విడదల రజిని. అక్రమ కేసులు పెట్టి తనను తన కుటుంబ సభ్యులను భయపెట్టలేరన్న విడదల రజిని, కేసులకు భయపడమని మరింత బలంగా ఎదుగుతామని అన్నారు. నాలుగేళ్లు అధికారంలో ఉందని దోపిడీలు, దౌర్జన్యాలు, ఇల్లీగల్ పనులు చేసి సంపాదించుకుందామని అనుకుంటున్నారేమో.. నేను మరో 30 నుంచి 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా.. మీరు ఎక్కడున్నా లాక్కొచ్చి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. కట్టుకథలు అల్లి తమపై కేసులు పెడుతున్న ఏ ఒక్కరినీ మరచిపోమని, వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అధికారులు అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పిన రజిని.. అక్రమాలకు కొమ్ముకాయొద్దని హితవు పలికారు. కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, అలాంటి వారు భవిష్యత్ లో తగిన పరిణామాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే పుల్లారావుతోపాటు టీడీపీ నాయకులు, అధికారులు ఏం చేసినా రియాక్షన్ కు సిద్ధంగా ఉండాలని, ఆ రోజు కచ్చితంగా వస్తుందని అన్నారు. మీ అందరి సంగతి తేలుస్తామని రజని వార్నింగ్ ఇచ్చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## వైసీపీలోకి ఉండవల్లి

కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వం పైన ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత మొదలైందని జగన్ చెబుతున్నారు. ప్రభుత్వం పైన విమర్శలను ఎక్కు పెట్టారు. ఇటు పార్టీ కార్యకర్తల కోసం తాను గతం కంటే భిన్నంగా పని చేస్తానని హామీ ఇస్తున్నారు. ఉగాది నుంచి జిల్లాల పర్యటనలకు జగన్ సిద్ధం అవుతున్నారు. ఇటు వైసీపీలో ముఖ్య నేతలు పార్టీ వీడుతున్నారు. ఈ సమయంలోనే గత అనుభవాలు.. ఓటమితో జగన్ వ్యూహం మార్చారు. నాడు వైఎస్సార్ తో సన్నిహితంగా ఉన్న సీనియర్లను తన పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు బెంగళూరు కేంద్రంగా చర్చలు సాగుతున్నాయి.

**రీ ఎంట్రీ ఇస్తారా :** అందులో భాగంగానే ముందుగా మాజీ మంత్రి శైలజానాథ్ వైసీపీలో చేరారు. ఇప్పుడు మాజీ ఎంపీ ఉండవల్లి వైసీపీలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. 2014లో రాష్ట్ర విభజన తరువాత ఉండవల్లి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. విభజన బిల్లు వ్యతిరేకించటంతో నాడు కాంగ్రెస్ ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఆ తరువాత క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ.. విభజన సమస్యల పైన పోరాటం చేస్తున్నారు. జగన్ సీఎం అయిన సమయం లో పూర్తి మద్దతుగా నిలిచారు. ఆ తరువాత జగన్ పైన విమర్శలు చేసారు. తాజాగా జగన్ ఓడిన తరువాత పరిమితంగానే స్పందిస్తున్నారు. పోలవరం పైన ఉండవల్లి ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు.

**ఉండవల్లి వస్తున్నారంటూ :** బీజేపీకి తొలి నుంచి వ్యతిరేకిగా ముద్ర పడిన ఉండవల్లి.. ప్రస్తుతం వైసీపీలోకి రావాలంటూ ఆ పార్టీ ముఖ్య నేతలు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. వైఎస్ సన్నిహితుడుగా పేరున్న ఉండవల్లి రాకతో పార్టీకి మంచి వాయిస్ ఉంటుందని భావిస్తున్నారు. ఉండవల్లి ఈ నెల 26 తరువాత వైసీపీలో చేరుతారనే ప్రచారం పార్టీలో జరుగుతోంది. ౦౦

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ ఫిబ్రవరి/9/2025




www.viswamvoice.com

### ఇన్ఫోసిస్ ఐ.టి రంగంలో
## ఆదిత్య విద్యార్ధులదే!



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం ఇన్ఫోసిస్, ఐటి రంగాలలో సిస్టమ్స్ అసోసియేట్స్ గా ,సి. టి. సి .2.22 ఎల్.పి.ఏ గా 24 మంది ఎంపిక కావడం గర్వకారణం కానీ రాజమండ్రి ఎస్పీ గంగిరెడ్డి తెలియజేశారు. బీసీహెచ్ చెందిన 14 మంది వరుసగా శ్రీ వెంకట సత్య రామలింగేశ్వర అనంత నాగ బండారు,శ్రీలోకేష్ ఈరంకి, లక్ష్మీ వెంకట సుబ్రహ్మణ్యం గోకవరపు,రాహుల్ సాయి ఫణీంద్ర మూర్తి రేవటి, దుర్గా ప్రశాంత్ సేనాపతి, అనంత కుమార్ రెడ్డి ఉప్పాడ, నిఖిల్ సురేంద్ర దూలం, జ్ఞానేంద్ర హరి కిరణ్ మూకల, ఎస్ వి ఎస్ ఎం ఎల్ శ్రీ చైత్ర బాలాంతరపు, భానురత్నశ్రీ బలుగురి,ఆర్న తనూజశ్రీ బొబ్బిలి, హేమలత శీలం, మేఘన ధవళ, డేటా సైన్స్ లో ఐదుగురు వరుసగా, భవాని ప్రసాద్ కొల్లి,దేవి శ్రీ చక్రి నామ, మోహన నాగ ప్రవీణ్ పువ్వల, వీర వెంకటలక్ష్మి నారాయణరెడ్డి తాడి, పుష్ప సంజన పసుమర్తి, ఎయిర్ కి చెందిన జాహ్నవి ముంత, ఎంపీసీఎస్ కి చెందిన రేవతి పంచికట్ల శ్రీ వెంకట రమ్య పెన్నమరెడ్డి, ఎమ్మెస్సీఎస్ లో వెంకట మురళీకృష్ణ బీనా బోయిన, దేవి సేన పతుల మరియు ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో 15 మంది తోపాటు 39 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం తమకు చాలా ఆనందకరమని ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ , ఛైర్మన్డా.నల్లమిల్లి శేషారెడ్డి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణారెడ్డి విద్యార్థులను అభినందనలతో ముంచెత్తారు. ముఖ్యంగా సిఆర్టి టీం అధినేత శ్రీనివాసరెడ్డి, సిఆర్టి టీం లకు, ప్లేస్మెంట్ ఆఫీసర్ దుర్గారావు లకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి చైర్మన్ తన శుభాకాంక్షలు తెలియజేశారు.

### పాండవులతీర్ధం అన్న సమారాధనకు
## కంబాల విరాళం





గోకవరం, విశ్వంవాయిస్ న్యూస్: గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో పాండవుల తీర్థం జాతర ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పాండవుల తీర్థం ఉత్సవాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. పాండవులు కొండపైకి వెళ్లారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. పాండవుల తీర్థం అన్న సమారాధనకు కంబాల శ్రీనివాసరావు లక్ష 11,000 వేలు రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రంప ఎర్రంపాలెం గ్రామస్తులకు ఏ అవసరం వచ్చిన, ఎటువంటి కార్యక్రమం చేయాలన్న తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అన్నసమారాధనకు ఇచ్చిన విరాళం సరిపోకపోతే ఇంకా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రజల సంక్షేమానికి అనేక అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నిరుపేద ప్రజలు సేవ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రంప ఎర్రంపాలెం గ్రామం గంగభవాని నగర్ లో శ్రీశ్రీశ్రీ దేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల అధివిష్ణు, ఉంగరాల మణిరత్నం, దాసరి ధర్మరాజు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఎటపాకలో జోరుగా పట్టభద్రుల
## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు





ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్: తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఏజెన్సీ ప్రాంతంలో జోరుగా సాగుతోంది. ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం నుంచి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎటపాక టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎటపాక మండల కేంద్రంలో కూటమినేతలు పర్యటించారు. 30 మంది ఓటర్లకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు వెళ్లారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్సీ ఏసీ బాచినేని శ్రీకాంత్ , జిల్లా తెలుగు యువత నాయకులు పాటి సంపత్ , వార్డ్ మెంబర్ అలవాల వెంకట్రావు , మాజీ జెడ్పిటిసి గొడేటి రవికుమార్, సరిహద్దు సత్యనారాయణ, దుద్దుకూరు రాము, పాలడుగు నవీన్ లాసాగరపు నరేష్, గజ్జల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్తుశాఖ నెపంతో
## ఆర్ అండ్ బీ చెట్ల అక్రమ నరికివేత

### విద్యుత్తు ఏఈ ఫిర్యాదు చేసినా రాని అధికారులు... ఎంచక్కా దుంగలను దొంగిలించిన దొంగలు









శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ : చతుష్షష్టి కళల్లో ఒకటైన చోరకళ బాగా వంట పట్టించుకున్న కొందరు దొంగలు ఏకంగా ప్రభుత్వ ఆస్తులకు కున్నాం వేస్తున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో శంఖవరం - కత్తిపూడి ఆర్ అండ్ బీ రహదారికి ఇరువైపులా ప్రయాణీకులకు చల్లని నీడను ఇస్తూ, ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తూ, స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తోన్న చెట్లను అక్రమంగా పట్టపగలే నరికి దొంగతనంగా తరలించుకునిపోయి అమ్మి సొమ్ము చేసుకుని జేబు, పొట్ట నింపుకోవడం కొందరు దొంగలకు ఆలవాలంగా మారింది. ఈ చెట్లను నరకాలంటే అదేమంత చిన్న పని కాకపోవడంతో విద్యుత్తు శాఖను సాకుగా చూపుతూ చెట్లను అనధికారికంగా నరికేస్తున్నారు. ఈ రోడ్డులో కొత్త విద్యుత్తు స్థంభాల ఏర్పాటు, పాత వాటి స్థానంలో కొత్త వాటి పునః ఏర్పాటు సమయంలో ఈ చెట్లు విద్యుత్తు తీగలకు అడ్డు వస్తున్నాయనే నెపంతో వాటిని చాలా తెలివిగా నరికేస్తున్నారు. నెల్లిపూడి ముఖద్వారం బీరువాల కంపెనీ మొదలుకొని శంఖవరం ముఖద్వారం పరమేశ్వరి స్టోన్ క్రషర్ వరకూ కొత్తగా విద్యుత్తు స్థంబాలను ఏర్పాటు చేసి, తీగలను అమర్చాలనే ఉద్దేశంతో ఆ మేరకు అడ్డు వచ్చే చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతూ ఆర్ అండ్ బీ డిఇఇకి రెండు నెల ముందస్తుగా మండల విద్యుత్తుశాఖ ఇంఛార్జి ఏఈ భగతి కుమార్ లేఖను రాసారు. ఆర్ అండ్ బి శాఖ ఆలస్యం చేస్తుండటంతో కొంతంగి గ్రామ రెవెన్యూ పరిధిలో శాంతి ఆశ్రమం రోడ్డు కూడలి నుండి శంఖవరం వైపుగా కొన్ని కొత్త విద్యుత్ స్తంభాలను నవంబరు 2 నుంచి ఈ ఫిబ్రవరి 2 వ తారీఖు వరకూ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారు. మరికొన్ని స్థంభాలను ఏర్పాటు చేయడం, చెట్ల కొమ్మలను తొలగించడం ఆపై ఆ స్థంభాలకు తీగలను ఏర్పాటు చేయడం మిగిలి ఉంది. బిల్లులు విడుదల జాప్యంతో స్థంభాల ఏర్పాటును కాంట్రాక్టర్ తాత్కాలికంగా ఆపివేశారు. అంతే ఇదే అదనుగా భావించిన దొంగలు తీగలను ఏర్పాటుకు అడ్డొస్తున్న చెట్లను తమను విద్యుత్ శాఖ నరకమన్నదని దారిన పోయే వారికి చెపుతూ ఎంచక్కా శుక్రవారం నాటికి మూడు రోజుల్లో సుమారు 10 నిద్ర గన్నేరు, తాటి చెట్లను పట్టపగలే కొందరు దొంగలు నరికేశారు. ఈ అక్రమ నరికివేతను శంఖవరం జనసేన అధ్యక్షుడు మేకల కృష్ణ నిలువరిస్తూ ప్రశ్నించగా దుంగటకలపఉఊలను విడిచిపెట్టి పరారయ్యారు. ఆపై కాస్త పరిస్థితి సద్దుమణిగాక వచ్చి అవసరమైన, వీలైనంత మేరకు దుంగలను, కలపను తరలించుకు పోయారు. అయితే చెట్లను అక్రమంగా నరికేస్తున్న విషయాన్ని మండల విద్యుత్తుశాఖ ఇంఛార్జి ఏఈ భగతి కుమార్ శుక్రవారమే ఆర్ అండ్ బీ డిఇఇకి ఫోన్లో ఫిర్యాదు చేసినా అప్పటి కప్పుడు సిబ్బంది రాలేదు. దీంతో దొంగలు పని సులువు అయ్యింది. ఈ చెట్లను అక్రమంగా నరికి తరలించుకు పోయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శంఖవరం జనసేన అధ్యక్షుడు మేకల కృష్ణ (9849766978) పత్రికా ముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### ఢిల్లీలో వికసించిన
## కమలం

### ప్రజలు ఆప్‌ను చీపురుతో ఊడ్చేసారు బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజలే బిజెపికి అండ



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టిన హస్తిన ప్రజలకు అభినందనలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పాలూరి సత్యానందం దేశప్రజలు మోదీ పాలన కోరుకొంటున్నారు డిల్లీ ప్రజలు ఆప్ ను చీపురుతో ఊడ్చేసారు బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజలే బిజెపికి అండ దేశరాజధాని డిల్లీలో బిజెపి ముందంజలో ఉంది మొత్తం70 స్దానాలకుగాను 48. చోట్ల గెలిచింది బిజెపి మ్యాజిక్ ఫిగర్ దాటి అత్యధిక స్థానాల్లో లీడింగ్ ఉంది పూర్తి ఆధిపత్యం సాధించింది బిజెపి. వరుసగా ఆప్ అధికారంలోకి రావాలన్న ఆశలు అడియాశలు కాగా కాంగ్రెస్ బోణీ కూడా లేదని ఇక బిజెపి డబల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని పాలూరి హర్షం వ్యక్తం చేశారు.పరిపాలకులు అవినీతి పరులైతే ప్రజలతీర్పు ఎలాఉంటుందో ఆంధ్రప్రజలు చూపించారు. ఈరోజు హాస్తిన ప్రజలు తెలుగు ప్రజలను ఆదర్శంగా తీసుకొని అవినీతి ఆప్‌ను అక్రమాల కాంగ్రెస్ ను పక్కనబెట్టి దర్మం కోసం నీతికోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ఎన్ డి ఏ కి పట్టంకట్టారని పాలూరి తెలిపారు.హర్షం ప్రకటించిన వారిలో మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, జిల్లా బీజేపీ కార్యదర్శి గొల కోటి వెంకటేశ్వరరావు,పాలాటి మాధవ స్వామి, కోటిపల్లి దామోదర్, కిరణ్ తదితరులు హర్షం తెలిపారు

### కోనసీమ తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి
## దేవస్థానానికి పోటెత్తిన భక్తులు

### హుండీ లెక్కింపు







కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 14162 రూ. విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 6722రూ, వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 1198రూ, సుప్రభాతం దర్శనం టికెట్లు 50, తులాభారం టిక్కెట్లు 20 కళ్యాణ కట్ట టిక్కెట్లు 594 లడ్డు ప్రసాదం విక్రయిం 40261నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,90,148/రూ లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,93,932/రూ లుగోశాల విరాళం ద్వారా 10,062/- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 2,705/-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 7,08,100/రూ లు శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 13,44,400/రూ లు శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 13,36,968/రూ లు శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 1000/-శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 23,760/-శ్రీ స్వామి వారి సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 20,000/-శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 6,03,915/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 90,216/- మొత్తం రుసుము రూ 47,25,206/- వచ్చినవని డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

### జనార్ధనస్వామి రథోత్సవానికి
## కిక్కిరిసిన భక్తజనం



మండపేట టౌన్, విశ్వంవాయిస్ : ప్రసిద్ధ శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీనవ జనార్ధన స్వాముల్లో ఒకటైన మండపేట భోగ జనార్ధన స్వామి వారి రథోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని స్వామి వారి రథంలో ఊరేగింపు నిర్వహించారు. మండపేటలోని రథం సెంటర్ లో రథోత్సవాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, ఉమ్మడి జిల్లా టిడిపి ఉపాధ్య క్షులు వీ సాయికుమార్ బాబు లు ప్రారంభించారు. ఆలయ ఈవో కామేశ్వరరావు పర్యవేక్షణ లో ఈ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. జనార్ధన స్వామివారి రథాన్ని మామిడి తోరణాలతో పచ్చని అరటి గెలలతో పూలదండలతో అందంగా అలంకరించారు. శ్రీదేవి భూదేవి శ్రీ సమేత జనార్ధన స్వామి కళ్యాణ ఉత్సవ విగ్రహాలను రథంలో ప్రతిష్టించారు. భక్తుల గోవింద నామాలతో మంగళ వాయిద్యాలతో రథం ముందుకు కదిలింది. కలువపువ్వు సెంటర్ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రథం పై ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి రెండు రోజులు పాటు ఇక్కడ వుంటారు.

### కవల గంగాధరంను సాలువాతో సత్కరించిన
## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామ జనసేన నాయకులు కవల గంగాధరం రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. గంగాధరం పుట్టినరోజు అని తెలిసి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారిని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



మందపల్లి దేవస్థానం

## పోటెత్తిన భక్తులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషే కము లు ద్వారా రూ.1,39,100/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 25,392/-లు మొత్తం వెరసి రూ.1,64,4,92/- ఆదాయం వచ్చింది అని నల్లం సూర్య చక్రధరరావు, ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహ ణాధికారి తెలియజేశారు.




## వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. అనంతరం స్వీకరించిన వినతులకు పరిష్కార మార్గం చూపుతామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, చీకట్ల అబ్బు, బూసి భాస్కరరావు, బండారు వీరబాబు, గనిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





ఆదివారం 9/ ఫిబ్రవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

ఉత్తమ భోదనోపకరనాలు పోటీలలో

## ఉత్తమ భోదనోపకరనాలుగా శ్యామ్ ఎంపిక




**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ర్యాలి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ 9వ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాద్యాయులకు నిర్వహించిన భోదనోపకరనాలు పోటీలలో ఉత్తమ భోదనోపకర నాలుగా ఆత్రేయపురం మండలం మెర్లపాలెంలో నెంబరు 1 ప్రాథమిక పాఠశాలలో డిప్యుటేషన్ పై పనిచేస్తున్న చింతా శ్యామ్ కుమార్ చిన్నారులకు గుణాత్మక విద్యా కొరకై తయారు చేసిన మ్యాజిక్ ద్వారా విద్యా భోధన అనే భోదనోపకరనాలు ఉత్తమ జిల్లా స్థాయి భోదనోకరనాలుగా ఎంపికైన సందర్భంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి రాంబాబు చేతుల మీదుగా శ్యామ్ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్యామ్ ను జిల్లా విద్యాశాఖాధికారి షేక్ వలి భాష,ఆత్రేయపురం మండల విద్యాశాఖాదికార్లు వి.వరప్రసాద్, మచ్చ సాహెబ్‌లు తదితరులు అభినందించారు.



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవంలో రాజకీయ నాయకులు, అధికారులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటి పల్లి మండలం అంతర్వే ది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవ నేత్రపర్వంగా అత్యంత వైభవగా ప్రభుత్వ పరంగా నిర్వహించారు. దేదీప్యమానంగా శు క్రవారం రాత్రి అంతర్వేది క్షేత్రంలో కళ్యాణ వేడు కలు కన్నుల





పండుగగా నిర్వహించడం జరిగింది. అనాదిగా వస్తున్న సాంప్ర దాయం ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూ రుకు చెందిన ఆలయ స్థాపకుల కుటుంబ సభ్యు లు రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహుదూర్ వారు శ్రీవారి తరుపున మరి యు అర్చక స్వాములు అమ్మవారి తరుపున వివాహకర్తలుగా వ్యవ హరించి ముందుగా స్వామి వారిని తదుపరి అమ్మ వారిని వేద పండి తుల అర్చకుల మంత్రో చ్చారణల నడుమ అర్చ కులు వేరువేరుగా పల్ల కీలలో కళ్యాణ మండ పానికి తీసుకుని వచ్చా రు. శుక్రవారం రాత్రి 12. 55 నిమిషాలకు మృగ శిర నక్షత్ర యుక్త వృచ్ఛిక లగ్న మందు శ్రీ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభ వంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుముందు సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వాహనంపై గ్రామోత్సవం రాత్రి 8 గంటలకు కంచు గరుడ వాహనంపై గ్రామోత్సవం ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తదుపరి అగ్నికుల క్షత్రి యుల ఆధ్వర్యంలో గరుడ వాహనంపై శ్రీ స్వామి వారిని మాడ వీధుల ద్వారా ఊరేగించి కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చారు. కళ్యాణోత్సవానికి ముందుగా హాజరైన కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ ,స్థానిక శాసన సభ్యులు దేవ వరప్రసాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ రమేష్ రాజు, అంతర్వేది శ్రీ లక్ష్మీనరసిం హస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణో త్సవం నయ నానంద కరంగా సాగింది. సుము హూర్త సమయం లో జీలకర్ర బెల్లం మిశ్రమం శిరస్సుపై ఉంచడం, మాంగల్య ధారణ , తలంబ్రాల ఘట్టాలు ఆద్యంతం ఆహుతులైన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మాత్యులు వాస శెట్టి సుభాష్ జిల్లాకలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, దంపతులు జేసీ టి నిషాతి రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎస్పీ బి కృష్ణారావు దంపతులు ఆలయ చైర్మన్ కలిదిండి కుమార రామ గోపాల రాజా బహద్దూర్, ఆర్డిఓ ఉత్సవ కమిటీ చైర్మన్ కే మాధవి, కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్, ఆలయ ఈవో సత్యనా రాయణ కల్యా ణోత్సవంలో పాల్గొన్నారు.

క్షణమే ఆత్మ రక్షణ కల్పించాలంటూ

## జనసేన వీరమహిళా బోడపాటి మరియా ఆవేదన




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలీసు లతో ఇంట్లో రాద్ధాంతం సృష్టించడం, తనకు భయ మేస్తుందని తక్షణమే ఆత్మ రక్షణ కల్పించాలంటూ 24వ డివిజన్ వీర మహిళ బోడపాటి మరియ ఆవేదన వ్యక్తం చేసింది. కాకినాడ 24వ డివిజన్ ముగ్గుపేట తన నివాసం వద్ద బోడపాటి మరియ కుటుంబ సభ్యులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ ఆవిర్భావం నుంచి 2024 ఎన్నికల్లో గెలుపుకు పని చేయడం జరిగిందన్నారు. తనపై ఉన్న నమ్మకంతో 12వ డివిజన్ బాధితులు పక్కా ఇల్లులు కట్టించేలా కృషి చేయాలని, తన వద్దకు రావడంతో, కాళిపోయి న చోటే పక్కా గృహాలు నిర్మించాలని ఉద్యమించడంతో గంజా యి, డ్రగ్స్ ఉన్నాయంటూ తన ఇంట్లో పోలీసులతో సోదాలు చేయించి మనోభావాలు దెబ్బతీశారని మరియ ఆవేదన వ్యక్తం చేసింది. తాము వుంటున్న అద్దె ఇంట్లో పోలీసులు రావడంతో ఇల్లు ఖాళీ చేయాలని ఓనర్ లు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడమే తాను చేసిన నేరమా అంటూ నాయకుల్ని ప్రశ్నించారు. తనకు తన కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను వీర మహిళా మరియ కోరారు.

## ప్రజాపాలనకు పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

### యు.వెంకటేశ్వరరావు బిజెపి మండల అధ్యక్షుడు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై బీజేపీ జెండా. -ఢిల్లీలో బిజెపి ఘనవిజయం సందర్భంగా స్వీట్లు పంచి విజయోత్సవాలు ప్రజా పాలనకు పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు యు. వెంకటేశ్వరరావు బిజెపి మండల అధ్యక్షుడు అన్నారు దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి ఘన విజయం. భారతీయ జనతా పార్టీ ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు ఆధ్వ ర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ సూచనలతో మండల కేంద్రం ఆత్రేయపురంలో స్థానిక కాలువ రేవనందు ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా స్వీట్లు పంచుతూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రజా పాలనకు పట్టంకట్టి బిజెపిని ఘనవిజయంగా గెలిపించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా 27 సంవత్సరాల తర్వాత మళ్లీ ఢిల్లీ గడ్డమీద బీజేపీ జెండా రెపరెపలాడిందని,ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు చిత్తుగా ఓడిపోయాయని, ప్రజలు నీతికి నిజాయితీకి, మంచి పాలనకు ఓటు వేసి బిజెపిని గెలిపించారని ఆయన అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి మాట్లాడుతూ నరేంద్ర మోడీ మంచి కార్యక్రమాలు, దేశ అభివృద్ధి, అదేవిధంగా ప్రజాపాలన అంశాలపై ప్రజలు ఢిల్లీలో ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల మాజీ అధ్యక్షుడు నడుంపల్లి సుబ్బరాజు, బిజెపి మండల ప్రతినిధి అల్లు భాస్కరరావు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడవెల్లి రాంబాబు, మండల యువమోర్చా అధ్యక్షుడు తాడాల సుబ్రహ్మణ్యం, వాడపల్లి బూత్ అధ్యక్షులు పడాల నాగేశ్వరరావు, అల్లు రామకృష్ణ, బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యనమలను కలసిన మెట్ల..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** తుని నియోజకవర్గం, ఏ.వి నగరం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు చే నిర్మించిన శ్రీ శ్రీ దేవి శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 8వ. వార్షికోత్సవ సందర్భంగా శ్రీ స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని అనంతరం యనమల రామకృష్ణుడుని మర్యాదపూర్వకంగా కలుసుకొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్ మామిడాల వెంకటేష్, రమేష్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బీజేపీ విజయంతో

## అమలాపురంలో బీజేపీ నేతలు సంబరాలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ వద్ద జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజల అవినీతి ఆమ్ ఆద్మీ పాలన కు చమర గీతం పాడారని అన్నారు. అనేక స్కాం లకు పాల్పడిన అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు మట్టికరి పించారు అని అన్నారు. 27 ఏళ్ల తర్వాత సంవత్సరాల నిరీక్షణ దేశ రాజధాని లో బీజేపీ జెండా ఎగురవేసిందని అన్నారు. ఢిల్లీ ప్రజల ఆప్‌ను చీపురుతో వూడ్చేసారని అన్నారు. దేశం నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలో ప్రగతి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఢిల్లీ ప్రజల అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కన్వీనర్ ఆకుల వీరబాబు, సీనియర్ నాయకులు ఆర్వీ నాయుడు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అయ్యల భాషా, జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గోకరకొండ గంగన్న స్వామి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పసుపులేటి మహాలక్ష్మి, అమలాపురం రూరల్ యువమోర్చా అధ్యక్షుడు బొంతు శివాజీ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షు లు చిలకమర్రి కస్తూరి, కటికిరెడ్డి తమ్మయ్య నాయుడు, మోకా సుబ్బారావు,ఆదిలక్ష్మి, కాళ్ళకూరి గోపి, యనమదల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలి శ్రీ జగన్మోహిని

## కేశవ & గోపాలస్వామికి ఆలయానికి విరాళాల వెల్లువ

**కొత్తపేట / ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రంగారెడ్డి జిల్లా దమ్మాయి గూడ వాస్తవ్యులు చిన్నకోట్ల శ్రీరాముల నాగ వెంకట రమేష్, రామలక్ష్మి దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ .. గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పధకమునకు రూ.5,001/-లు సమర్పించి యున్నారు. సి.పార్ధసారధి రిటైర్డ్ ఐఏఎస్ వారుకి శేష వస్త్రంతో సత్కరించడమైనది గ్రంధి నాగార్జున్ మెహెర్ సమీర దంపతులు అన్నదాన పధకమునకు రూ.10,116/- లు రాజమహేంద్రవరం వాస్తవ్యులు వెత్సా సత్య కిషోర్ మెహెర్ లక్ష్మి దంపతులు అన్నదాన పధకమునకు రూ.10,116/- లుఆన్ లైన్





ద్వారా సమర్పించియున్నారు. వారికి శ్రీ స్వామి వారి చిత్రపటం, అన్నదానం రశీదు, బాండ్ పంపడమైనది దాతలకు ఆశీర్వచనం చేసి, శ్రీ స్వామి వారి ఫొటో, చరిత్ర పుస్తకంతో సత్కరించడమైనది అని ఆలయ కార్యనిర్వా హణాధికారి తెలియజేశారు

## పునాది అభ్యసనాన్ని క్షేత్రస్థాయికి తీసుకుని వెళ్లాలి

### ముగిసిన ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణా తరగతులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పునాది అభ్యసనాన్ని ఉపాధ్యాయులు క్షేత్ర స్థాయికి తీసుకుని వెళ్లాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిట రింగ్ అధికారి, ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్ కోర్సు కోఆర్డినేటర్ పి.రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని చెయ్యేరు శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎఫ్ఎల్ఎన్ 9వ దశ శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు తెలుగు, గణితం సబ్జెక్టుల్లో ప్రాథమిక భావనలను ఆటపాటలతో కూడిన విద్య ద్వారా నేర్పించడాన్ని ఎఫ్ఎల్ఎన్ తెలి యజేస్తుందన్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల స్థాయి



ఆధారంగా విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలని పిలుపునిచ్చా రు. జిల్లావ్యాప్తంగా 1245 మంది ప్రాథమిక పాఠశా లల ఉపాధ్యాయులకు తొమ్మిది స్పెల్స్ ద్వారా శిక్షణ పూర్తి చేసినట్లు ఏఎంవో రాంబాబు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కొండగుంటూరు ట్రైనింగ్ సెంటర్‌లో 515 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందగా, చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో 730 మంది ఉపాధ్యాయులు రెండు స్పెల్స్‌లో శిక్షణ పొంది నట్లు ఆయన తెలిపారు. మండల విద్యాశాఖ అధికా రులు వైవీవీ సత్యనారాయణ, ఆర్.ఉదయ భాస్కర రావు, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ జీవన్ ఆనంద్, కేఆ ర్‌పీ ఎ.కొండలరావులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలపై సమాజంలో నమ్మకం కలిగించేలా బోధన చేయాలని, అప్పుడే ప్రాథమిక పాఠశాలలు పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటాయన్నారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని, విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరిగే విధంగా బోధన చేపట్టాలన్నా రు. సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన అనుభవాలను వివరించారు. సమావేశంలో 370 మంది ఉపాధ్యాయులు, 21 మంది డీఆర్పీలు పాల్గొన్నారు.



## పుట్టినరోజున ఎమ్మెల్యే దంపతుల ఆశీర్వాదం తీసుకున్న బండారు మురళి

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అధిష్ఠానం ఎల్లవేళలా కృషి చేస్తుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ గొడారిగుంటలోని రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ నివాసం వద్ద పంతం నానాజీ, యువనాయకులు పంతం సందీప్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ పుట్టినరోజు వేడుకలు జనసేన నాయకులు, వీర మహిళలు మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా పంతం నానాజీ దంపతుల వద్ద బండారు మురళీ ఆశీర్వాదం తీసుకుని, అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ రమేష్, నీటి సంఘం అద్యక్షులు గోవిందు రాజులు, జన సేన నాయకులు వీర మహిళలు భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.



### భాష్యం జోనల్ స్పోర్ట్స్ మీట్లో
## సత్తా చాటిన జగ్గంపేట భాష్యం విద్యార్థులు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ఐడియల్ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన భాష్యం జోనల్ స్పోర్ట్స్ మీట్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు సత్తా కొనసాగించారని ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్లో భాష్యం విద్యాసంస్థలకు చెందిన పది జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు సీనియర్స్ విభాగంలో బాలికలు కబడ్డీ, క్యారమ్స్, టెన్నికాయిట్ క్రీడల్లో విజేతలుగా నిలిచారన్నారు. సీనియర్స్ బాలురు భాగంలో వాలీబాల్లో రన్నర్స్గా నిలిచార న్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యర్థులకు జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ కె.వి.ఎస్. జి.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతీ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పది బ్రాంచ్ల ప్రిన్సిపల్స్ , వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం జరిగిన ఎన్నికల్లో 12మందితో నూతన కార్యవర్గం ఎంపికైన సంగతి తెలిసిందేభీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయంలో గవర్నిగ్ బాడీ సభ్యులు స్వాతిప్రసాద్, అంజిబాబు, సాయి నాద్ తదితరులు పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడు ఆర్వీ. రాజేష్(ఐ. న్యూస్), కార్యదర్శి డి.మోహన్(సిటీ కేబుల్), కోశాధికారి పి.చైతన్య(10టీవీ), ఉపాధ్యక్షులు సిహెచ్. ఎస్.పళ్లం రాజు (ఆంధ్రప్రభ), వి.గోపీనాథ్(ఎస్వీవి), జాయింట్ సెక్రటరీ ఎస్కే.చిష్టి(కెసిసి న్యూస్), డి.ఏడుకొండలు (పెన్ పవర్), కార్యవర్గ సభ్యులు గుండు శ్రీనివాసరావు (హెచ్ఎమ్ టీవీ),ఆకెళ్ళ శ్రీనివాస్(గ్రేటర్ న్యూస్), ఎంవీ. రమణ(సాక్షి టీవీ), అనసూరి సూర్యనారాయణ(టీవీ-9), ఎమ్.సత్యసాయి కిషోర్ (99టీవీ), కె.మహాలక్ష్మి(నందిని) (బిఆర్కే టీవీ) క్లబ్ నియమనిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రమాణ స్వీకారం చేసి ప్రమాణ పత్రం సమర్పించారు. నూతన కార్యవర్గానికి ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, పుల్లా శ్రీరాములు ఆధ్వర్యంలో స్వామి వారి దర్శనం చేసుకొని వేదపండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గవర్నిగ్ బాడీ సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

### కాకినాడ నుండి కుంభమేళా వెళ్లే
## ప్రత్యేక రైలును ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కాకినాడ- ప్రయాగ్ రాజ్ ప్రత్యేక రైలును శనివారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ జిల్లా ప్రజల సౌకర్యార్థం మహా కుంభమేళాకు అదనపు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర రైల్వేశాఖ మంత్రికి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసిన సంగతి విదితమే. కాగా శనివారం మధ్యాహ్నం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ చేరుకుని రైల్వే అధికారులు,



ప్రయాణికుల సమక్షంలో జెండా ఊపి రైలు ను ప్రారంభించారు. అనంతరం కాకినాడ నుండి సామర్లకోట వరకు స్లీపర్ బోగిలో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి కుంభమేళాలో పుణ్య స్థానాలు ఆచరించి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ కుంభమేళకు వెళ్తున్న భక్తుల కు పండ్లు, బిస్కెట్లు వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కుడా చైర్మన్ తుమ్మల బాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లాజర్ బాబు నాయకులు నున్న దొరబాబు, మాదేపల్లి శ్రీనివాస్, రావు అక్షయ్, నాగేశ్వరావు, ధనబాబు, మనోజ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబీ 100వ సారి రక్తదానానికి ప్రాణదాత పురస్కారం

### ఘనంగా సన్మానించిన పద్మభూషణ్ చిరంజీవి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చిరంజీవి ఐ అండ్ బ్లడ్ డొనేషన్ సెంటరుకు 100 వ సారి కూడా దిగ్విజయంగా రక్తదానం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల చిరంజీవి యువత అధ్యక్షుడు మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబి)ని ప్రాణదాత (లైఫ్ సేవియర్) పురస్కారంతో మెగాస్టార్, పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి ఘనంగా సత్కరించారు. 1998 అక్టోబర్ 2 న ప్రారంభించిన చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ రక్త నిధి, కంటి నిధిగా రెండు విభాగాలుగా 27 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న శిబిరాలకు స్వతహాగా చిరంజీవికి వీరాభిమాని అయిన సూర్యకిరణ్ హాజరు కావడం తాను రక్తాదానం చేయడంతో పాటు తన బంధువులు, జనసేన హితులు, స్నేహితులతోనూ కూడా రక్తదానం చేయించడాన్ని బాబీ తన నిత్యకృత్యంగా అలవాటు చేసుకున్నారు. ఈ 27 ఏళ్లుగా బాబీ రక్తదానం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాదులో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో బాబీ రక్తదానం చేశారు. పద్మభూషణ్ చిరంజీవి స్ఫూర్తితో ఇప్పటి వరకు బాబీ చేసిన రక్తదానం సంఖ్య నేటితో 100 సంఖ్యకు చేరుకుంది. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ 27 సంవత్సరాల అంకిత భావంతో రక్త, నేత్ర దానాల సమాజ ప్రభావ ప్రయాణంలో 50 సార్లు, 100 సార్లు రక్తదానం చేసిన వారికి పురస్కారాలను బహూకరిస్తూ ఘన పౌర సన్మానాలను ట్రస్ట్ చేస్తోంది. ఈ క్రమంలో రక్తదానంతో లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాతల్లో ఒకరైన మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబి)ని నేటి హైదరాబాద్ రక్తదానం శిబిరంలో ప్రాణదాత (లైఫ్ సేవియర్) పురస్కారంతో పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి, ఆయన సుతుడు రామ్ చరణ్ ఘనంగా సత్కరించారు. యోగ్యతా పత్రాన్ని, జ్ఞాపికనూ అందజేసారు. దీంతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని బాబీ స్వగృహంలోనూ, చిరంజీవి యువతలోనూ ఆనందోత్సాహాలు నిండుకున్నాయి. అరుదైన ఈ చరిత్రను సొంతం చేసుకున్న బాబీని పలువురు నేరుగానూ, చరవాణీలోనూ అభినందిస్తున్నారు.

## ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా టీ పృథ్వీరాజ్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఐఎల్ఏ జిల్లా సమావేశంలో జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు జి శాంత కుమార్ నియమించారు. ఐ ఎల్ ఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా టీ పృథ్వీరాజ్,



జిల్లా ప్రధాన కార్యదర్శిగా పితాని వెంకటేశ్వ రరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా కోలా శ్రీహరిరావు, కార్యదర్శిగా వందే విజయ రాజ్ కుమార్, కోశాధికారిగా జేవీ రమణ లతో కార్యవర్గాన్ని నియమించారు.

## సాయిప్రియ సేవాసమితి 132వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంత లో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయ వంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 132 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సంద ర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం ఉద యం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మధ్య మొత్తం 700 మందికి అన్నదానం చేసారు. దీంతో అన్న దానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపా నీయ సదుపాయ కేంద్రం అన్నదానంలో స్వచ్ఛందంగా వడ్డింపు సేవలను అందించిన పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లంకిషోర్, కోలా శివ, జ్యోతుల వాసు, మాకిరెడ్డి సూరిబాబు, ఆకుల రాంబాబు, మడికి వీరబాబు, నౌడు శేఖర్, కీర్తి చిన్నా, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, నురుకర్తి చంద్ర శేఖర్లను జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. ఈ అన్న సదుపాయ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపును ఇచ్చింది.

## 'ఓడలరేవు దత్తత అభివృద్ధిని విస్మరిస్తే ఓఎన్జీసీపై పోరు'

**అల్లవరం,** కృష్ణాగోదావరి బేసిన్ పరిధిలో 30ఏళ్లుగా చమురు నిక్షేపాలు తరలించుకుపోతున్న ఓఎన్జీసీ స్థానికులకు ఉపాధి, ఓడలరేవు గ్రామ దత్తత, అభివృద్ధిపై ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే టెర్మినల్స్లో ఓఎన్జీసీ కార్యకలాపాలను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు. ఓడలరేవు ముత్యాలమ్మ ఆలయంవద్ద సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ అధ్యక్షతన గ్రామస్తులు, నాయకులు సమావేశమై ఓఎన్జీసీ నిర్లక్ష్యంపై ధ్వజమెత్తారు. అర్హులైన స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, ప్లాంటు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టపచాలని, ఓడలరేవు బీచ్ను



పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండు చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణకు న్యాయవాదులు నడుం బిగించాలి

### - సుప్రీంకోర్టు న్యాయవాది, ఐఎల్ఏ జాతీయ అధ్యక్షులు చింతల శ్రీకాంత్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగ అమలులో పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదులు నడుం బిగించాలని సుప్రీంకోర్టు ది ఐ ఎల్ ఏ జాతీయ అధ్యక్షులు చింతల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం కాకినాడ కోర్టుల ప్రాంగణంలో శనివారం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని సమాజానికి అందించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఐ ఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంతకుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు సామాజిక సమస్యల పరిష్కారం దిశగా ఐఎల్ఏ కృషి చేస్తుందన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ సామా న్యులకు మెరుగైన న్యాయం అందించే దుకు న్యాయవాదులు కృషి చేయాలన్నారు సభకు అధ్యక్షత వహించిన న్యాయవాది టీ పృథ్వీరాజ్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న





సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం ఐఎల్ఏ కృషి చేస్తుంద న్నారు. బార అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలలో చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు జవహర్ అలీ పిల్లి శ్రీనివాస్ జయలక్ష్మి పితాని శ్రీనివాస్ సయ్యద్ సాలార్ ప్రసన్నకుమార్ జేవి రమణ సునీత తదితరులు పాల్గొన్నారు

## రథోత్సవ కార్యక్రమంలో సుమారు లక్షల పదివేల మంది భక్తులు

### ఆర్. డి. ఒ.కె మాధవి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణో త్సవాల్లో భాగంగా శనివారం నాగశుద్ధ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో సుమారు లక్షల పదివేల మంది భక్తులు పాల్గొనడం జరి గిందని ఆర్డిఓ ఉత్సవ కమిటీ చైర్మన్ కే మాధవి తెలిపారు. శనివారం సాయంత్రం పాత్రికేయల సమావేశంలో మాట్లాడు తూ మధ్యాహ్నం రెండున్నర గంటలకు రథోత్సవాన్ని మేళతా ళాలు మ్యూజికల్ బ్యాండ్ పార్టీలతో ఉత్సవమూర్తులను రథంపై నుంచి వస్త్రాల అలంకరించి రథోత్సవాన్ని పోలీస్ బందోబస్తు నడుమ ఘనంగా నిర్వహించి. రథాన్ని మండపం వీధిలో నిలుపుదల చేశారన్నారు. భక్తులంద రికీ స్వామివారి అక్షింతలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ రాజా కలిదిండి రామగోపాల రాజ బహుదూర్ మరియు స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డివిఎస్ రమేష్ బాబు అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహక అధికారి వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ భూతనీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ పున:ప్రారంభం

### - ముఖ్య అతిథిగా యువ నాయకుడు సందీప్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** 60 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ భూతనీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పున:ప్రతిష్ఠా కార్యక్రమం తమ చేతులమీదుగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు జివిఎస్ఆర్ కన్ స్ట్రక్షన్స్ అధినేత గీసాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. కాకినాడ ఇంద్రపాలెం రోడ్లో గల శ్రీశ్రీశ్రీ భూతనీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ పున:ప్రారంభ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గీసాల శ్రీనివాసరావు బుజ్జమ్మ దంపతుల చేతుల మీదుగా పూజాధి కార్యక్రమాలు, హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్య నారాయణమూర్తి మరియు జనసేన పార్టీ యువ నాయకులు పంతం సందీప్ ముఖ్యఅతిధులుగా పాల్గొని స్వామి దర్శించు కున్నారు. ఈ సంధర్భంగా గీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 60 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమం తమ చేతులమీద జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1965 సంవత్సరంలో స్థాపించబడిన ఈ



దేవాలయం రోడ్డు విస్తరణలో భాగంగా కొంతమేర పక్కకు జరపడం జరిగిందని, తదుపరి కొంతకాలానికి ఆలయం శిధిలావస్తకు చేరడంతో భక్తులు, దాతలు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో మరల నూతన ఆలయాన్ని పున:నిర్మించుకుని నేడు స్వామి వారికి ప్రాణప్రతిష్ఠ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ శాస్త్రోక్తంగా పూజాధి కార్యక్రమాలు, హోమాలు నిర్వహించి స్వామి వారికి ప్రాణప్రతిష్ఠ చేయడం జరిగిందని, ఆలయ పున:నిర్మాణం పురస్కరించుకుని వేలమందికి అన్నప్రసాద వితరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై అవగాహన సదస్సు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా సీతానగరం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం డా. ఎ వి కె. చైతన్య ఆధ్వర్యంలో జరిగింది వైద్య, ఆరోగ్య, ఐ సి డి ఎస్, విద్య సేకలా సామాన్వయంతో ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. చైతన్య మాట్లాడుతూ సీతానగరం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలలు,కాలేజీలు, అంగన్వాడి కేంద్రలలో వున్నా 12,944 మంది పిల్లలకు నులి పురుగుల నిర్మూలనకోసం ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎమ్ భారతి, ఎంఇఓ నాయక్, వైద్యాధికారిని ఇ యేసురణి , ఎంపీహెచ్ఈవో వై ఎ ఎస్ రాయుడు, పి హెచ్ ఎన్ ఆదిలక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్లు కె. సుధాకర్, జి. దైవకృప, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్లు వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీవారి చక్రస్నానం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ రోడ్డులోని సింహాచలనగర్ శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామిక్షేత్రం చందనయాత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 11 గంటలకు శ్రీవారి చక్రస్నానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ధర్మకర్తలు కాలెపుసూర్యసింహాచలం,కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు అవసరాల శ్రీ కిరణ్ స్వామి,వారి శిష్య బృందం,వేద పండితుల సమక్షంలో వేద మంత్రోచ్చారణ మధ్య ఆలయం ఆవరణలో ఉన్న కోనేరులో శ్రీవారి చక్రస్నానం ఘట్టం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని తిలకించారు.తొలుత ఉదయం, 8 గంటలకు ఆరాధన, హోమాలు, నిత్యరూప దర్శనం (చందన రూప సేవ)జరిగాయి. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఆలయం వద్ద భక్తులకు శ్రీవారి అన్న ప్రసాదం, తదియారాధన (అన్న సమారాధన) జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.




విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## హమ్ ఆద్మీని మట్టికరిపించిన భాజపా -అడపా.
### - ఎన్డీఏ నాయకులకు కృతజ్ఞతలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
ఢిల్లీ ప్రజలు అవినీతి అమ్ ఆద్మీ పార్టీని మట్టికరిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై విశ్వాసంతో,ఢిల్లీ ఎన్నికల్లో 27 సంవత్సరాల తర్వాత మోడీ నాయకత్వంలో ఢిల్లీ పీఠానికి కైవాసం చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని కోరుకొండ మండలం భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కోరుకొండలో ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఘనవిజయం సాధించినందుకు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాయి. అనంతరం సుధీర్ మాట్లాడుతూ లిక్కర్ వంటి అవినీతి, అసమర్థత పాలనతో విసిగిపోయిన ఢిల్లీ ప్రజలు హమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపకులు కేజ్రీవాల్ నే చిత్తుచిత్తుగా ఓడించి, మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి,సంక్షేమానికి అడ్రస్ గా ఉన్న భారతీయ జనతాపార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టకట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఢిల్లీ ఎన్నికల్లో భాజపాకు మద్దతుగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తదితరులకు మండల శ్రేణులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలపాల వెంకన్న, పచారి నరసింహమూర్తి, తగరంపూడి గణపతి, కర్రీ గణేష్, మద్దిపాటి రజిని, పెనకటి రాంబాబు, తనకాల బాబు, చొంగ సూర్యనారాయణ, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ నిర్ణయాలు వర్ధమాన దేశాల విద్యార్థులకు, ఉద్యోగులకు గొడ్డలిపెట్టు..
### - పి.డి.ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్**
ఇటీవల అమెరికా ప్రెసిడెంట్గా ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్ అదే రోజు వందలాది ప్రాజెక్టు ఫైల్స్ మీద సంతకాలు పెట్టి చరిత్ర రికార్డు సృష్టించినట్లు ప్రపంచ మీడియా మొత్తం చెవులు బొక్కలు పడేలా ప్రచారం చేశాయి. జో బైడెన్ అమెరికాను ఏకతాటి మీదకు తీసుకురాలేక పోయాడనీ, కమలాహారిస్ సైతం అమెరికన్ ప్రజల మనోభావాలను గెలుచుకోలేకపోయారనీ, ట్రంప్పై పూర్తి విశ్వాసంతోనే అధికారానికి తీసుకొచ్చినట్లు కూడా ప్రచారాలను లంకించుకున్నారు. ట్రంప్ విజయాన్ని ప్రపంచంలోని పలు దేశాలు స్వాగతిస్తున్నట్లు గొప్పగా ప్రకటించుకుంటున్నాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే అమెరికాలో అనేక సమస్యలు తెరమీదకు వచ్చాయి.ట్రంప్ తీసుకున్న ప్రజా వ్యతిరేక, విద్యార్థి వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు దుర్మార్గమైనవి. ట్రంప్ నిర్ణయాలు వర్ధమాన దేశాలలోని విద్యార్థులకు, ఉద్యోగులకు గొడ్డలిపెట్టుగా తయరయ్యాయని పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు. ప్రపంచంలోని వందలాది దేశాల నుండి విద్యార్థులు స్వంత పూచీకత్తుపై అప్పులు చేసుకుని చదువుకునేందుకు వీసాలపై అమెరికాకు రావడాన్ని ట్రంప్ సర్కార్ అడ్డుకుంటున్నది. సంవత్సరాల తరబడి అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను, ఆర్థిక పరిస్థితి సరిగాలేని విద్యార్థులు షాపుల్లో



పార్ట్ టైమ్ జాబ్స్ చేయడాన్ని కూడా ట్రంప్ సర్కార్ అడ్డుకుంటున్నది. అక్రమ వలసలను అదుపు చేస్తున్నట్లు ట్రంపు పేర్కొంటున్నాడు. నిన్న మొన్నటి అంతర్జాతీయ వార్తలను పరిశీలిస్తే ఈ పరిస్థితి మనకు అర్థమవుతున్నది. భారతదేశం నుండి అమెరికా వెళ్లిన వేలాది మంది విద్యార్థులను, పార్ట్ టైమ్ ఉద్యోగస్తులను ప్రత్యేకమైన విమానంలో ఖైదీలను పంపించినట్లుగా ఇండియాకు ట్రంప్ తిరిగి పంపించారు. అమెరికాకు ట్రంప్ అధ్యక్షుడుగా ఎన్నిక కావాలనీ, దానికి అమెరికాలోని భారతీయులు తమ అమూల్యమైన ఓట్లు వేయాలనీ అమెరికాలోని భారతీయులకు భారత ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి ట్రంప్ వస్తే ఇండియాకు అనుకూలంగా అనేక నిర్ణయాలు తీసుకుంటారని, భారత్కు ఎన్నో రకాలుగా సహకరిస్తారని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన ట్రంప్ నేడు హెచ్ 1బి వీసాలపై,అమెరికా పౌరసత్వం పై కఠినమైన నిర్ణయాలు తీసుకుని అమెరికాలోని భారతీయుల పట్ల, విద్యార్థులపట్ల, పార్ట్ టైమ్ ఉద్యోగుల పట్ల తన వ్యతిరేకతను ప్రకటించి దుర్మార్గుడిగా నిలిచారు. మోడీ – ట్రంపు ఫాసిస్టు విధానాలకు ఈ సంఘటనలు ప్రత్యక్ష నిదర్శనాలు. అమెరికా ఒక వైపు పాలస్తీనాపై ఇజ్రాయెల్కు దురాక్రమణ దాడులకు, మారణకాండకు ప్రోత్సహిస్తోంది. మరోవైపు ఉక్రెయిన్ను రెచ్చగొడుతూ మధ్య ఆసియాలో తన కుటిల రాజకీయ ఎత్తుగడలను, దుర్మార్గమైన వ్యూహాలను ముందుకు తెస్తోంది.

ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలకు తెరలేపుతోంది. ప్రజలను ఊచకోత కోయిస్తోంది. తన క్రూర నేరస్త స్వభావాన్ని ప్రపంచ ప్రజల ముందు మరోసారి అమెరికా బట్ట బయలు చేసుకొంటున్నది. కొన్ని దశాబ్దాలుగా రూపాయి విలువను పతనానికి తొక్కి డాలర్ను ఆకాశానికెత్తుకుంటూ ప్రపంచ మార్కెట్లను, మానవ వనరులను అమెరికా కొల్లగొడుతున్నది. దీనిని ప్రపంచ దేశాలు, ప్రపంచ మేధావులు, ప్రజాస్వామికవాదులు, ప్రపంచ శాంతి కాముకులు ప్రతి ఒక్కరూ ఖండించాలని పిడిఎస్ యు రాష్ట్ర కార్యవర్గం కోరుతున్నది. ట్రంప్ తన నిర్ణయాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

## ప్రజాసంక్షేమం ఆలయాల అభివృద్దే నా ధ్యేయం-కంబాల



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
ప్రజాసంక్షేమం ఆలయాల అభివృద్దే నా ప్రధాన ధ్యేయమని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోరు కొండ మండలం కోటి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దత్తసాయి ధ్యానమందిరం శంకుస్థాపన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.కంబాలకు శ్రీ దత్త సాయి ధ్యానమందిరం కమిటీసభ్యులు, మహిళలు పూల మాలతో ఘనంగా స్వాగతం పలుకుతూ హారతులు పట్టారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ నూతన ఆలయలనిర్మాణం, పురాతన ఆలయాల అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నిరుపేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నానన్నారు. కోటి గ్రామంలో. శ్రీ దత్తసాయి ధ్యాన మందిరం నిర్మాణానికి అన్నివిధాలా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని కమిటీ సభ్యులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్నదొర, వరసాల ప్రసాద్,డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు,పచ్చారి నరసింహమూర్తి, ధ్యాన మందిర ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రఘురామ, రమేష్ లకు నీరుకొండ చిరు సత్కారం






కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్
ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ లకు భారతీయ జనతాపార్టీ రాజానగరం నియోజకవర్గం కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి రాజమహేంద్రవరంలో విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలుకుతూ చిరు సత్కారం చేశారు. శనివారం శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ లు రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. నీరుకొండ వీరన్నచౌదరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించారు. అనంతరం రాజమహేంద్రవరం హోటల్ మంజీరా మహల్ లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కు ఘన సత్కార కార్యక్రమం ఉంది, దాని నిమిత్తం రాజమహేంద్రవరం తరలి వెళ్లారు.

## ఘనంగా కనకదుర్గమ్మ విగ్రహా పునర్ ప్రతిష్ట
### - భారీగా తరలివచ్చిన భక్తులు.. అన్నదానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక నారాయణ పురం గోపాల్ నగర్ పుంత రోడ్డులో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 11.26 గంటలకు శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనా కార్యక్రమం జరిగింది. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనమిప్పించారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు వేద మంత్రాలతో మార్మోగాయి. హోమాలు ముగిసిన అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, బొమ్మూరు సిఐ కాశీ విశ్వనాథ్, పలువురు నగర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మండ మోహన్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు మలిశెట్టి వాసు, వెంపా వెంకన్న, విన్నకోట తాతాజీ, పెంకే నాగరాజు, పోలవరపు పవన్, కండవల్లి వెంకటరత్నం, తుమ్మపల్లి ఆనంద్, ఎస్కె భాషా, నాయుడు,మునసా అప్పారావు,మలిశెట్టి చలపతి, నాగులాపల్లి శంకర్రావు, నరసింహరాజు, దాతలు పాల్గొన్నారు.

## 11,12 తేదీలలో మన్యం బంద్ కు సహకరించాలి
### - దేవీపట్నం పోలీస్ శాఖ వారికి వినతిపత్రం అందజేసిన ఆదివాసి జేఏసీ నాయకులు.



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసి హక్కులు,చట్టాలు పరిరక్షణ కోసం ఆదివాసి మేధావులు రాజకీయ పార్టీలకతీతంగా ఆదివాసీ ప్రజానీకం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కరక్షకులు, మహిళలు, యువతీ యువకులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజానీకం స్వచ్ఛందంగా భవిష్యత్ తరాల కోసం జరిగే ఈ బంద్ లో పాల్గొనాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు.కావున ఈనెల 11,12 తేదీలలో జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు అధికారులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానికం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 12న మన్యం బంద్ ను జయప్రదం చేయండి
### - ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసీలకు రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన ఆదివాసి హక్కులు,చట్టాలు పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాల కోసం జరిగే ఈనెల 12 తేదీన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసి మేధావులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ అమరవీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న హక్కులు,చట్టాలు 1/70 చట్టం అసెంబ్లీ పరిధిలోనివి కాదని భారత రాజ్యాంగం లోని ఐదో షెడ్యూల్ పేరా 5(2) ప్రకారం టీఏసితో కూడిన గవర్నర్ ద్వారా చట్టం చేయబడిందన్నారు.కావున షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసి హక్కులు,చట్టాలు పరిరక్షణ కోసం ఆదివాసి మేధావులు రాజకీయ పార్టీలకతీతంగా ఆదివాసీ ప్రజానీకం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మి



కులు, కరక్షకులు, మహిళలు, యువతీ యువ కులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజానీకం స్వచ్ఛందంగా భవిష్యత్ తరాల కోసం జరిగే ఈ బంద్ లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కావున ఈనెల 12 తేదీన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు,అన్ని వర్గాల ప్రజానికం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి కంబాల ఆర్థిక సహాయం





**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్**
అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామం నుంచి మైదాన ప్రాంతమైన గోకవరం మండలం గోపాలపురం గ్రామానికి మూడు కిలోమీటర్లు మేర గ్రావెల్ రోడ్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50,000 వేలు రూపాయలు గ్రామస్తులకు అందజేశారు. ఇందుకూరుపేట నుంచి గోపాలపురం రోడ్డు పెద్ద, పెద్ద గోతులు పడి చాలా అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డులో ప్రయాణిం చడానికి వాహనదారులు, ప్రయాణికులు, ముఖ్యంగా రైతులు, ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి గోపాలపురం గ్రామానికి చెం దిన బలిజ బాబురావు ఆధ్వర్యంలో ఆయా గ్రావ స్తులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వచ్చా రు. గ్రామస్తులందరూ స్వచ్ఛంగా రోడ్డు నిర్మిం చుకుంటామని, దానికి కావాల్సిన సహకారం అంది ంచాలని కోరగా, స్పందించిన కంబాల శ్రీని వాస రావు అధ్వాన రహదారి వల్ల గ్రామ స్తులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి, వారికి నేను న్నానని రోడ్డు పనులు ప్రారంభించమని రోడ్డు నిర్మాణానికి 50,000 వేలు రూపాయలు ఆర్థిక సహా యం గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద అంద జేశారు. ఇంకా ఏ అవసరం ఉన్నా ముందు ముందు సహా య, సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇన్నాళ్లకు కంబాల శ్రీనివాసరావు వల్ల తమ రోడ్డు బాగుపడుతుందని, ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు పనులను కూడా ఆయా గ్రామస్తులు పనులను మొదలుపెట్టారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యుల బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, గ్రామస్తులు అడపా బ్రహ్మాజీ,సాయి బాబు, రాజు, సూరి బాబు,పల్లయ్య,కే. జయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి జయకేతనం.. ప్రధాని మోడీ సుపరిపాలనకు నిదర్శనం
### దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం సాధించడం.. ప్రధానీ నరేంద్ర మోడీ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక పేర్కొన్నారు. ప్రధాని మోడీ,హెూం మంత్రి అమిత్ షా ల సారధ్యంలో బిజెపి దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. ఎంతో విజ్ఞులైన ఢిల్లీ ప్రజలు.. డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీ అభివృద్ధి చెందుతుందని భావించి బిజెపికి తిరుగులేని మెజార్టీ కట్టబెట్టారని హారిక విశ్లేషించారు. మద్యం కుంభకోణం ఇంకా అవినీతి ఆరోపణల కూరుకు పోయిన ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఊడ్చి పారేసారని పేర్కొన్నారు. హస్తినలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం దేశానికి శుభ సూచకమన్నారు. ఇప్పుడు సుస్థిరపాలన, శాంతిభద్రతల అమలుతో ఢిల్లీని అన్ని రంగాల్లోనూ బిజెపి అభివృద్ధి చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్న విషయం ఢిల్లీ ప్రజలు చాటి చెప్పారని హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఫలితాలు దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా మరోసారి రుజువు చేశాయన్నారు. ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.



### టిడిపి మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ఆదేశాల మేరకు

## శాంతినగర్ లో ఆధార్ సేవలు

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి పంచాయతీకి చెంది శాంతినగర్ లో శనివారంఆధార్ క్యాంప్ పెట్టడం జరిగిందని 72వ బూతు ఇన్చార్జ్ అద్దేపల్లి చిన్నారావు అన్నారు.మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆదేశాలు మేరకు శాంతినగర్ లో ఆధార్ కేంపు పెట్టడం వలన. ప్రజలు ఆనందించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ సేవలు వినియోగించుకున్నట్లు చిన్నారావు తెలిపారు.



## మన్యం బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర

**దేవీపట్నం, విశ్వం వాయిస్** శరభవరం, దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ... స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (ఆదివాసీ జేఏసీ) చేపట్టిన 12వ తేదీన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేశారన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసి యువతీ యువకులు చదువుతోపాటు ఆదివాసి హక్కులు,చట్టాలు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎందుకంటే 1/70 చట్టం అసెంబ్లీ పరిధిలోనిది కాదని భారత రాజ్యాంగంలోని 5వ, షెడ్యూలు పేరా 5(2)లో టీఏసీ తో కూడిన గవర్నర్ ద్వారా చట్టం చేయబడిందన్నారు. కావున ఆదివాసి ప్రజా ప్రతినిధులు,యువతీ యువకులు,విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు,కార్మికులు, కరక్షకులు, వ్యాపారస్తులు అందరూ స్వచ్ఛందంగా ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం

## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమంలో తన్మయత్వంతో పులకించిన భక్తులు








**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాద్రి పట్టణంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జూనియర్ కాలేజి వేదికగా శనివారం నాడు విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం కార్యక్రమం ఘనంగా జరిగింది. మేళతాళాలు , కొమ్ము నృత్యాలు , విచిత్ర వేషధారణలతో బయలుదేరిన స్వామి వారి శోభాయాత్ర జీయర్ మఠం నుండి కోర్టు ప్రాంగణం బస్టాండ్ మీదుగా జూనియర్ కాలేజీ ప్రాంగణంకు చేరుకుంది. శోభాయాత్రలో రామ భక్తులు విచిత్ర వేషధారణలతో మేళతాళాలతో కొమ్ము నృత్యాలతో, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఊరేగింపుగా జీయర్ స్వామి వారి శోభాయాత్ర జరిగింది. వేదిక వద్దకు చేరుకున్న జీయర్ స్వామి జీయర్ మఠం జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేదికపై నుండి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ విష్ణు ఏకాదశి సహస్ర పారా యణం గురించి వివరించారు. అనంతరం హాజరైన భక్తులతో విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణమును జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు , పట్టణ ప్రముఖులు పాకాల పాటి దుర్గాప్రసాద్ తో పాటు సభ్యులు, వేద పండితులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలి

- మార్చురి వద్ద వ్యాపారం చేస్తున్న ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి
- గుండుబోగుల సత్తిబాబు మృతి పట్ల సమగ్ర విచారణ చేయాలి
- టీడీపీ నగర కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్ డిమాండ్
- ఆసుపత్రి ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డికి ఫిర్యాదు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పూర్తియిలో అవినీతి, నిర్లక్ష్యంతో ఉన్న రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వాసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రకాళన చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి, 50వ డివిజన్ ఇన్‌ఛార్జ్ మరుకుర్తి రవి యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వాసుపత్రి ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్‌రెడ్డికి టీడీపీ నాయకులు అజ్జరపు రమేష్, కొత్తల కిషోర్ తదితరులతో కలిసి శనివారం ఫిర్యాదు చేశారు. రాజమహేంద్రవరం నియోజవర్గంలోని ఈ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో మంది పేదలకు వైద్య సేవలందిస్తోందని, వైద్యం నిమిత్తం చుట్టు పక్కల ఉన్న అనేక మారుమూల గ్రామాల నుంచి వైద్యం నిమిత్తం వస్తుంటారని, అయితే వైద్యుల నిర్లక్ష్యమో లేక మరే ఇతర కారణాలో తెలియదు కానీ వైద్యం నిమిత్తం ఇక్కడకు వచ్చే వారికి సక్రమమైన వైద్యం అందడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో సకాలంలో వైద్యం అందక సీతానగరం మండలం శ్రీరామనగరానికి చెందిన గుండుబోగుల సత్తిబాబు (42) అనే యువకుడు మృతి చెందాడని, అతని మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణం కావచ్చని ఆరోపించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేసి సత్తిబాబు నిండు ప్రాణం పోయేందుకు నిర్లక్ష్యం వహించిన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని కోవాలని ఫిర్యాదు ద్వారా ఆయన్ను కోరారు. అలాగే ఆసుపత్రి ఆవరణలోని మార్చురిలో నిత్యం పోర్టు మార్టం జరుగుతుంటాయని, ఇక్కడ పోస్టు మార్టం నిర్వహించే వైద్యుడి సహాయకుడి అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న ప్రసాద్ అనే వ్యక్తి మృతదేహాలతో వ్యాపారం చేస్తూ వారి బంధువుల దగ్గర నుంచి అధిక మొత్తంలో ఆర్థికంగా దోచుకుంటున్నాడని, ఈ విషయంలో కూడా సమగ్ర విచారణ చేసి ప్రసాద్‌పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై స్పందించిన ప్రత్యేకాధికారి భాస్కర్ రెడ్డి పై విషయాలపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.

టీడీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# ట్రాఫిక్ సమస్య లేకుండా శివరాత్రి పండుగ విజయవంతం చేయటమే అసలైన పండుగ : మాజీ ఎమ్మెల్యేగోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కొండ కింద సొంత స్థలాలు అద్దెకు ఇవ్వాలన్న టీడీపీ నాయకులకు కప్పం కట్టాలిసిందే అని ఆరోపించిన గోపిరెడ్డి**

**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్:** నియోజకవర్గ పారిశుధ్యం పై పెట్టిన శ్రద్ధలో కాస్త అయినా కోటప్పకొండ తిరునాళ్ల పై పెట్టలని లక్షల మంది భక్తులు వచ్చే మహా శివరాత్రి పండుగకుఇంకా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవటం బాధాకరం అని మాజీశాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానికపార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి పండుగ అంటే ఎన్నో కష్టనష్టాలు ఉంటాయి అన్ని రకాల శాఖల సారధ్యం లో అందరిని కలుపొకొని ముందుకు వెళ్తూ కొండా పండగ విజయవంతం చేయాలి . కానీ పండుగా ఇంకా 15 రోజులు ఉన్న శివ రాత్రి పండుగ పనులు ఇంకా ఒక కొలిక్కి కూడా రాలేకపోవటంవెనుక మతలబు ఏమిటో అర్థం కావటం లేదు . కొండా కింద రోడ్ల మార్గం కానీ కొండా పైన నీటి సౌకర్యం కానీ ఏ పని పూర్తి కాలేదు. కొండా కు వచ్చే ఆదాయం కోటి రూపాయలు ఉన్న వాటితో కూడా అభివృద్ధి పనులు చేయటంలేదు కొండకావురు, గురువాయిపాలెం వెళ్లే రోడ్డు మార్గం కూడా సక్రమంగా లేదు అని దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేదు అని గోపిరెడ్డి అన్నారు. రాష్ట్రం లో రెండవ అతి పెద్ద పండగ మహా శివరాత్రి అని అలాంటి పండగ కోసం కూడా సరిగ్గా ఏర్పాట్లు చేయటం లో స్థానిక ఎం ఎల్ ఏ పూర్తిగా విఫలం అయ్యారు అని అయన అన్నారు. కొండ కింద ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవటం లోఅధికార పార్టీ కి చెందిన ఓ నాయకుడు కొందరు వ్యాపారుల నుండి నుండి డబ్బులు వసులు చేయటం మరి దారుణం అని గోపిరెడ్డి అన్నారు. ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా కొన్ని రోడ్డులు వేస్తున్నారు అని వారికీ ఇష్టంవచ్చినట్టు చేసుకుంటూ పోతున్నారు అని ప్రజలు అంత గమనిస్తున్నారని కొండకు వచ్చే భక్తుల కోసం బస్ ల సంఖ్య పెంచకుండా ఇంకా తగ్గించటం దారుణం అని అయన తెలిపారు. ట్రాఫిక్ సమస్య లేకుండా రాకుండా చేయటమే నిజమైన పండుగ అని ప్రస్తుతం ఉన్న పోలీసులు అందరు కొత్త వారే అని డిఎస్పీ ఒక్కరూ మాత్రమే కొండ పండుగ పై అవగాహనా ఉన్న వ్యక్తి అని గోపిరెడ్డి తెలిపారు.

### గడువోకుర్తి టిడిపి సీనియర్ నాయకుడు

## మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు మృతి



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం గడువోకుర్తి పంచాయితీ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకుడు చలుమూర్తి నాగేశ్వరరావు శనివారం మృతి చెందారు. నాగేశ్వరరావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పెరాలసిస్ స్ట్రోక్ రావడంతో శనివారం రాజమహేంద్రవరం ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగేశ్వరరావు గడువోకుర్తి పంచాయతీ సర్పంచ్ గా మూడు సార్లు ఎన్నికై ఎన లేని సేవలు అందించారని అలానే నఅలానే మండల టిడిపి ఎస్ టి సెల్ అధ్యక్షులుగా నాగేశ్వరరావు పని చేశారని టిడిపి నాయకులు అన్నారు. వారిని కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి గడువొకుర్తి పంచాయతీలో తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూ రాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు వ్యక్త పరిశారు.

## మార్చి 8 న జాతీయ లోక్ అదాలత్





**పిడుగురాళ్ల, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల మేరకు ది .8-3- 2025 మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్, పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఫుల్ అడిషనల్ ఇన్చార్జి చైర్మన్ కం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ ప్రకటనలో తెలిపారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని పక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ఫ్రీ లిటిగేషన్ కేసులు ముందస్తు వాయిద్యములను తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు.

తద్వారా కక్షిదారులు సమయము, ధనము ఆదావుతుందని తెలియ జేశారు. 8- 3- 2025 న పిడుగురాళ్ల సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాల జరుగును కావున కక్షిదారులు ఈ అవకాశాన్నిసద్వినియోగ పరుచుకోవాల్సిందిగా కోరడమైనది.

### నగరంలో అనధికార కట్టడాలు నిర్మాణం పై

## నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా అనధికార కట్టడాలు నిర్మాణం జరగకుండా ప్లానింగ్ కార్యదర్శులు పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని, నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా వికాస్ నగర్, ఎస్విఎన్ కాలనీ, కొరెటేపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనధికార కట్టడాలపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, క్షేత్ర స్థాయిలో ప్లానింగ్ కార్యదర్శులు, టిపిబిఓలు పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి కార్యదర్శి హ్యాండ్ బుక్ లేదా డైరీ మైంటైన్ చేయాలని ఆదేశించారు. సచివాలయం పరిధిలో ప్రతి నిర్మాణం నిబందనల మేరకే జరగాలని, నిర్మాణం చేసుకునే వారు ప్లాన్ కి దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్గించాలన్నారు. అలాగే నిర్మాణం జరిగిన ప్రతి నిర్మాణంకు ఆస్తి పన్ను విధించేలా అడ్మిన్ కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలన్నారు. బహుళ అంతస్తు భవనాలకు కూడా ఓసి వచ్చే వరకు వేచి ఉండకుండా నివాసం ఉండే ప్లాట్ లకు పన్ను విధించాలని ఆదేశించారు. తమ క్షేత్ర స్థాయి పర్యటనల్లో అండర్ అసెస్మెంట్లు, అన్ అసెస్మెంట్లను గుర్తిస్తే సంబందిత అడ్మిన్ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఆర్ఓ మదన్ గోపాల్, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోజా అరెస్టు ఖాయమేనా..?



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** వైసీపీ ఫైర్ బ్రాండ్, మాజీ మంత్రి ఆర్ రోజాపై అరెస్టు కత్తి వేలాడుతోందా? అనే ప్రశ్న పొలిటికల్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. గత రెండు రోజులుగా రాజధాని అమరావతిలో ఈ విషయంపైనే హాట్ డిబేట్ నడుస్తోంది. 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో అప్పటి మంత్రి రోజా అవినీతికి పాల్పడ్డారని, సుమారు రూ.100 కోట్లు అవినీతి జరిగిందని ఆమెపై విజయవాడ వాసి ఒకరు సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన సీఐడీ అధికారులు చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. కేసులో ప్రధాన నిందితురాలిగా మాజీ మంత్రి రోజాను గుర్తించారని, ఆమె అరెస్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అనుమతి రావాల్సివుందని ప్రచారం జరుగుతోంది. రోజా అరెస్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో వాడివేడి చర్చకు దారితీస్తోంది. టీడీపీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యలపై విమర్శలతో విరుచుకుపడే రోజాను కట్టడి చేసేందుకు ఇదే సరైన సమయని గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? లేక మహిళలపై కక్ష సాధింపుల వల్ల పార్టీకి, తనకు బ్యాడ్ ఇమేజ్ వస్తుందని వెనక్కి తగ్గుతారా? అనేదానిపై క్లారిటీ రావాల్సివుంది. 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీల్లో అవినీతి జరిగిందని సీఐడీ ప్రాథమికంగా నిర్ధారించిందని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతి లేకుండా ఒక్క అడుగు కూడా ముందుకు వేయొద్దని ఉన్నతాధికారులు ఆదేశించడంతో కేసు దర్యాప్తును ఆపినట్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలను వరుసగా టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ నుంచి ఆయన క్యాబినెట్ లో మంత్రులుగా పనిచేసిన వారిలో ఎక్కువ మందిపై ఏదో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రోజాతోపాటు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పైనా సీఐడీకి ఫిర్యాదు అందింది. గత ప్రభుత్వంలో రోజా క్రీడాశాఖ మంత్రిగా ఉండగా, క్రిష్ణదాస్ రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు.

దీంతో వీరిద్దరిపై విజయవాడకు చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి ఫిర్యాదు చేశారు. గత ఏడాది ఆగస్టులో ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, దర్యాప్తు చేపట్టిన సీఐడీ అధికారులు ప్రాథమిక ఆధారాలు సంపాదించినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలపై వచ్చిన అవినీతి వ్యవహారాలపై దర్యాప్తు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కరినీ అరెస్టు చేయించలేదు. ప్రస్తుతానికి అరెస్టు అయిన వారిలో ప్రతి ఒక్కరు ఇతర కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. టీడీపీ కార్యాలయంపై దాడితోపాటు హత్య కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని మాత్రమే అరెస్టు చేసేందుకు సీఎం అనుమతి ఇస్తున్నారు.

# రియల్ స్టోరీని డామినేట్ చేసిన రీల్ స్టోరీ

సినీ వాయిస్ CINEMA



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందిన 'తండేల్' నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొందరు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లిన సమయంలో పాకిస్తాన్ కోస్ట్ గార్డ్ల చేతికి చిక్కి, అక్కడి జైల్లో పడి దాదాపు రెండేళ్ల తర్వాత బయటకు వచ్చిన ఇతివృత్తం తీసుకుని ప్రేమకథను జోడించి దర్శకుడు చందు మొండేటి సినిమాను రూపొందించారు. ప్రమోషన్ సమయంలో ఇది రియల్ స్టోరీ అంటూ ఎక్కువ ప్రమోట్ చేస్తూ వచ్చారు. దర్శకుడు చందు మొండేటి మాత్రం ఒక మంచి ప్రేమ కథ ఈ సినిమాలో ఉంటుందని చెబుతూ వచ్చారు. ఆయన చెప్పినట్లుగానే తండేల్‌లోని ప్రేమ కథకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. 'తండేల్'లోని రాజు, బుజ్జితల్లి మధ్య ఉండే ప్రేమ కథ హృదయాలను కదిలించే విధంగా ఉంది. మత్స్యకారుల రియల్ స్టోరీతో రూపొందిన సినిమా అనే ఆలోచనతో ఉండే ప్రేక్షకులను రీల్ లవ్ స్టోరీతో దర్శకుడు సర్‌ప్రైజ్ చేశాడు. ఫస్ట్ హాఫ్ మొత్తం ప్రేమ కథ అద్భుతంగా సాగింది. సెకండ్ హాఫ్ లోనూ పాకిస్తాన్ జైలు ఎపిసోడ్‌ని పరిమితం చేసి ఎక్కువ శాతం లవ్ సన్నివేశాలు, హీరో, హీరోయిన్ భావోద్వేగాలను చూపించడం లో దర్శకుడు సక్సెస్ అయ్యారు. ఒక రియల్ స్టోరీ లైన్‌తో సినిమా రూపొందినా రీల్ స్టోరీ పూర్తిగా డామినేట్ చేసింది. తండేల్ అంటే రియల్ కథ అని కాకుండా ఒక మంచి ప్రేమ కథ అనే భావన కలిగించాడు దర్శకుడు చందు మొండేటి. మత్స్యకారులకు సంబంధించిన సన్నివేశాలను ఎక్కువ పెట్టకుండా ఫస్ట్ హాఫ్‌లో లవ్ సీన్స్‌కి ప్రాముఖ్యత ఇచ్చారు. సెకండ్ హాఫ్‌లో దూరంగా ఉన్న ప్రేమికుల మధ్య ఉండే ఫీలింగ్‌ను చూపించాడు. మొత్తానికి పాకిస్తాన్‌కి చిక్కిన మత్స్యకారుల కథను కాస్త ప్రేమ కథగా మల్చడంలో దర్శకుడు చందు మొండేటి నూటికి నూరు శాతం సక్సెస్ అయ్యారు. నాగ చైతన్య, సాయి పల్లవి కాంబో లవ్ సన్నివేశాలు ఈమధ్య కాలంలో వచ్చిన లవ్ స్టోరీ సినిమాలతో పోల్చితే నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి. రియలిస్టిక్ స్క్రీన్‌ప్లేతో దర్శకుడు చందు మొండేటి ప్రేమకథను చక్కగా చూపించారు. రెండు హృదయాల బాధను, ఆవేదనను దర్శకుడు ప్రేక్షకులకు ఎక్కడా బోర్ అనిపించకుండా వారి లవ్ స్టోరీతో ట్రావెల్ అయ్యే విధంగా స్క్రీన్ ప్లే సాగింది.

# శర్వా36 కోసం పవన్ మూవీ టైటిల్?



ఈ మధ్య టాలీవుడ్ యంగ్ హీరోలంతా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాత సినిమాలను వాడుకోవడం మొదలుపెట్టారు. ఆయన పాటల దగ్గర నుంచి, ఆయన సినిమా టైటిల్స్ వరకు వేటినీ వదలడం లేదు. ఇప్పటికే పవన్ కెరీర్లో ఆల్ టైమ్ క్లాసిక్ గా నిలిచిన తొలిప్రేమ సినిమాను ఆయన అన్నయ్య కొడుకు వరుణ్ తేజ్ తీసి మంచి హిట్ అందుకున్నాడు. తమ్ముడు సినిమాను పవన్ కళ్యాణ్ వీరాభిమాని నితిన్ ఆల్రెడీ తీసేసుకున్నాడు. దిల్ రాజు బ్యానర్‌లో వేణు శ్రీ రామ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. విజయ్ దేవరకొండ ఖుషి అనే టైటిల్ ను వాడేసుకుని యావరేజ్ రిజల్ట్ అందుకున్నాడు. రీసెంట్‌గా యాంకర్ ప్రదీప్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ ను తీసుకున్నాడు. పవన్ సినిమా టైటిల్సే కాదు, తన పాటల్లోని పదాలను కూడా యంగ్ హీరోలు టైటిల్స్ గా వాడుకుంటున్నారు. పిల్లా నువ్వు లేని జీవితం, కెవ్వు కేక లాంటి సినిమాలు ఇప్పటికే వచ్చాయి. అయితే ఇప్పుడు తాజాగా టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ కూడా పవన్ టైటిల్ పై కన్నేసినట్టు తెలుస్తోంది. శర్వానంద్ హీరోగా యువి క్రియేషన్స్ బ్యానర్ లో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. అభిలాష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరో రాజశేఖర్, శర్వానంద్ కు తండ్రి పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది.



# లారెన్ గాట్లీబ్ గ్లామర్ ట్రీట్

లారెన్ గాట్లీబ్ తన యూఎస్ఏ టూర్‌లో తన ఉత్తమ జీవితాన్ని గడుపుతోంది మరియు ఆమె ప్రతి సరదా క్షణాన్ని తన అభిమానులతో పంచుకునేలా చూసుకుంటుంది! ఆమె సంక్రమించే శక్తి మరియు నృత్యం పట్ల మక్కువతో, లారెన్ తన పర్యటనను కొత్త శిఖరాలకు తీసుకువెళుతోంది, ఆమె వదులుకోబోయే కంటెంట్‌ను అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె తన ప్రయాణం యొక్క తదుపరి దశను ఆటపట్టిస్తున్నప్పుడు, ఆమె తన అనుచరులను అడుగుతుంది: ఆమె తదుపరి ఏ దేశాలు లేదా నగరాలను సందర్శించాలి? ఆమె తాజా పోస్ట్ ఆమెను తన వైభవంతో, ఉత్సాహపూరితమైన, స్వేచ్ఛాయుతమైన ప్రకంపనలతో సంగ్రహిస్తుంది, ఆమె తన జీవిత సమయాన్ని కలిగి ఉందని స్పష్టం చేసింది. లారెన్ ఫోటోలు డైనమిక్ మోషన్ మరియు స్వచ్ఛమైన ఆనందం యొక్క సంపూర్ణ సమ్మేళనం, ఈ ఉత్తేజకరమైన పర్యటనలో ఆమె ఎంత సరదాగా ఉందో చూపిస్తుంది. అభిమానులు ఇప్పటికే ఉత్సాహంతో సందడి చేస్తున్నారు, లారెన్ తదుపరి ఏ కొత్త నగరాలు మరియు దేశాలను సందర్శిస్తారో చూడాలని ఆసక్తిగా ఉన్నారు!

క్రీడా వాయిస్

# శతకాలతో హడలెత్తిన స్టేడియం



శ్రీలంకతో జరుగుతోన్న రెండో టెస్ట్‌లో రెండు అద్భుత సెంచరీలు నమోదయ్యాయి. ఆసీస్ వికెట్‌కీపర్ కమ్ బ్యాటర్ అలెక్స్ క్యారీ, తాత్కాలిక కెప్టెన్ స్టీవ్ స్మిత్ శతక్కొట్టారు. ఈ సెంచరీలతో పలు రికార్డులను నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో ఐదో స్థానంలో బరిలోకి దిగాడు క్యారీ. 118 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో తన కెరీర్ లో రెండో టెస్ట్ శతకాన్ని పూర్తి చేశాడు. మొత్తంగా రెండో రోజు ఆట ముగిసేసరికి 156 బంతుల్లో 139బి పరుగులు చేశాడు. ఇందులో 13 ఫోర్లు, 2 సిక్స్ లు ఉన్నాయి. అంతకుముందు క్యారీ తన తొలి టెస్ట్ శతకాన్ని 2022 బాక్సింగ్ డే టెస్ట్‌లో బాదాడు. మళ్లీ రెండో శతకం బాదటానికి ఇంత సమయం పట్టింది.ఇదే మ్యాచ్ లో స్టీవ్ స్మిత్ కూడా అద్భుత సెంచరీ బాదాడు. టెస్ట్‌ల్లో స్మిత్‌కు ఇది 36వ శతకం కావడం విశేషం. టెస్ట్ కెప్టెన్‌గా ఇది 17వ సెంచరీ. 191 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో ఈ శతకాన్ని పూర్తి చేశాడు. మొత్తంగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి 239 బంతుల్లో 9 ఫోర్లు, ఓ సిక్స్ సాయంతో 120 పరుగులు చేశాడు. లంక పర్యటనలో స్మిత్‌కు ఇది వరుసగా రెండో సెంచరీ కావడం మరో విశేషం. తొలి మ్యాచ్‌లోనూ స్మిత్ సెంచరీ బాదిన సంగతి తెలిసిందే. ఇక ఈ తాజా శతకంతో స్మిత్ ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ రికార్డును కూడా సమం చేశాడు. రూట్ 36 శతకాలతో స్మిత్ సమంగా నిలిచాడు. ఫాబ్ ఫోర్‌లో స్మిత్, రూట్ చెరో 36 సెంచరీలు చేయగా.. కేన్ విలియమ్సన్ 33, విరాట్ కోహ్లీ 30 శతకాలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అలానే ఈ శతకంతో స్మిత్.. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో ద్రవిడ్, రూట్ శతకాలతో సమంగా నిలిచాడు.


# 38 ఏళ్ల వయసులో.. మొన్న డబుల్ సెంచరీ..



ఆస్ట్రేలియా సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ లో అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసుపైబడిన క్రికెటర్లలో అత్యధిక పరుగులు సాధించిన తొలి ఆసీస్ బ్యాటర్ గా రికార్డుకెక్కాడు. అంటే టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసు దాటిన తర్వాత 3000 పరుగుల మార్క్ ను టచ్ చేసిన తొలి ఆసీస్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో 35 లేదా అంతకుమించిన వయసులో ఏ క్రికెటర్ కూడా 3 వేల పరుగుల మార్క్ ను టచ్ చేయలేదు. 35 లేదా అంతకన్నా ఎక్కువ వయసులో ఆస్ట్రేలియా తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో ఎవరెవరు ఉన్నారంటే.. ఉస్మాన్ ఖవాజా - 3016 పరుగులు, స్టీవ్ వా - 2554 పరుగులు, అలెన్ బోర్డర్ - 2473 పరుగులు, మైక్ హస్సీ - 2323 పరుగులు, క్రిస్ రోజర్స్ - 1996 పరుగులు, డాన్ బ్రాడ్‌మన్ - 1903 పరుగులుఅత్యంత లేటు వయసులో డబుల్ సెంచరీ, రీసెంట్ గా ముగిసిన తొలి టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీతో (232) మెరిశాడు. తద్వారా ఆసీస్ తరఫున డాన్ బ్రాడ్‌మన్ తర్వాత అత్యంత లేటు వయసులో డబుల్ సెంచరీ చేసిన క్రికెటర్ గా నిలిచాడు. ఖ్వాజా 38 ఏళ్ల 43 రోజుల వయసులో.. తన కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీని బాదాడు. ఈ మ్యాచ్ లో శ్రీలంకపై ఆస్ట్రేలియా భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం లంకతో జరుగుతోన్న రెండో మ్యాచ్ లో ఉస్మాన్ ఖ్వాజాతో పాటు నాథన్ లియోన్ కూడా ఓ రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా ఖండంలో.. టెస్టుల్లో 150కి పైగా వికెట్లు పడగొట్టిన తొలి నాన్ - ఆసియన్ బౌలర్‌గా నిలిచాడు. ఆసియాలో టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన నాన్-ఆసియన్ బౌలర్లు వీరే

నాథన్ లియోన్- 30 టెస్టుల్లో 150 వికెట్లు, షేన్ వార్న్- 25 టెస్టుల్లో 127 వికెట్లు, డేనియల్ వెటోరి- 21 టెస్టుల్లో 98 వికెట్లు, జేమ్స్ ఆండర్సన్- 32 టెస్టుల్లో 92 వికెట్లు.

# ఆ 24 గంటలు బుమ్రాకు కీలకం!




త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో జస్‌ప్రీత్ బుమ్రా ఆడుతాడా లేదా? ప్రస్తుతం అతడి ఫిట్ నెస్ పరిస్థితి ఎలా ఉంది? అనే ప్రశ్న క్రికెట్ ప్రియులను గత కొద్ది రోజులుగా వెంటాడుతోనే ఉంది. అయితే తాజాగా ఆ ప్రశ్నలకు సమాధానం మరి కొన్ని గంటల్లో తెలియనుంది. బీసీసీఐ మెడికల్ టీమ్ సమక్షంలో ఈ టెస్టులను నిర్వహించారని తెలిసింది. రీసెంట్‌గా జనవరిలో బుమ్రాకు ఒకసారి స్కానింగ్ తీశారట. మళ్లీ ఇప్పుడు స్కానింగ్ చేసినట్లు సమాచారం అందింది. ఈ రెండు స్కానింగ్‌లను న్యూజిలాండ్‌కు చెందిన డాక్టర్ రోవన్ స్కాటెన్ పరిశీలించి, ఫైనల్ డెసిషన్ తీసుకుంటారని క్రికెట్ వర్గాలు తెలిపాయి. మరో 24 గంటల్లోగా రిపోర్ట్స్ లో ఉన్న విషయాన్ని బయట పెడతారట. ఈ రిపోర్ట్స్ రిజల్ట్ ఆధారంగా బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతాడా లేదా అనేది క్లారిటీ వచ్చేస్తుంది. బుమ్రా ఫిట్ నెస్ సాధిస్తే.. ఛాంపియన్స్ ట్రోఫీ కన్నా ముందు ఇంగ్లాండ్ తో జరిగే మూడో వన్డే లోనూ ఆడించొచ్చు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ నాయకత్వంలో ఇప్పటికే జట్టును కూడా ప్రకటించారు. ఇందులో బుమ్రాకు కూడా చోటిచ్చారు. అయితే స్క్వాడ్‌లో ఏమైనా మార్పులు చేయాల్సిన అవసరం వస్తే.. ఫిబ్రవరి 12లోగా చెప్పాలి. అదే తుది గడువు. కాబట్టి బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తే ఓకే. లేదంటే.. జట్టులోకి మరొకరిని తీసుకునే ఛాన్స్ ఉంది. వాస్తవానికి హర్షిత్ రాణాను ట్రావెల్ రిజర్వ్‌గా తీసుకున్నారు. కాకపోతే అతడిని రిజర్వ్ గానే ఉంచి.. వరుణ్ చక్రవర్తిని తీసుకోనే అవకాశం ఉండొచ్చని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com